ప్రజాశక్తి

ఆదివారం 17 సెప్టెంబర్ 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

పేదలకు తప్పని అగచాట్లు

- తాడేపల్లిలో ఇళ్లు ఖాళీ చేయాలంటూ నోటీసులు
- ప్రత్యామ్నాయం చూపకుండా అధికారుల హడావుడి
- సర్కారు తీరుపై గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాల లబ్ధిదారులలో అసంతృప్తి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాలకు చెందిన 50 వేలమంది పేద కుటుంబాలు తీవ్ర సంక్షోభంలో ఉన్నాయి. తాము నివశించే ప్రాంతంలో స్థలాలు ఇచ్చి ఇళ్లనిర్మించకుండా రాజధానిలో స్థలాలు కేటాయించి ఇళ్ల నిర్మాణం చేపడతామని ప్రకటించి తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడంతో హైకోర్టు స్టే ఉత్తర్వులతో నిర్మాణాలు నిలిచిపోయాయి. దీంతో లబ్ధిదారుల పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిలా తయారు అయింది. రాజధాని అమరావతిలోని ఆర్-5 జోన్‌లో ఇళ్ల నిర్మాణాన్ని నిలిపివేస్తూ రాష్ట్ర హైకోర్టు గత నెల 3వ తేదీన స్టే ఇచ్చింది. ఈ స్టే ఉత్తర్వులను తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీలు చేయగా ఈనెల ఒకటో తేదీన స్టే ఉత్తర్వులను నిలిపి వేయడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. దీంతో ఆర్-5 జోన్‌లో ఇళ్ల నిర్మాణం మరింత అయోమయంలో చిక్కుకుంది. హైకోర్టు నిర్ణయంపై స్టే ఇవ్వడానికి నిరాకరించిన సుప్రీంకోర్టు తదుపరి విచారణకు నవంబరుకు వాయిదా వేసింది. నవంబరు అంటే దాదాపుగా ఎన్నికల సమయం సమీపిస్తుందని, ఇక ఇళ్ల నిర్మాణాలు జరిగే అవకాశం లేదని లబ్ధిదారులు ఆశలు వదులుకున్నట్టేనని అధికారులు నర్మగర్భంగా చెబుతున్నారు. ఈ నేపధ్యంలో తాడేపల్లిలో సీఎం నివాసానికి సమీపంలో నివశిస్తున్న దాదాపు వెయ్యి కుటుంబాల వారిని ఇళ్లు ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేశారు. దీంతో తాడేపల్లి నివాసితులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. తమకు స్థానికంగా ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పి చివరికి రాజధానిలో కేటాయించారని, చివరికి అక్కడ కూడా తమకు ఇళ్లు నిర్మించుకునే అవకాశం రాలేదని ఇప్పుడు తమ పరిస్థితి ఏమిటని తాడేపల్లి వాసులు వాపోతున్నారు. తమకు రాజధానిలో ఇల్లు వస్తుందనుకున్న నమ్మకం పోయిందని లబ్ధిదారులు వ్యాఖ్యానిస్తున్నారు. రాజధాని అమరావతి పరిధిలో గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాలకు చెందిన 50,793 మంది పేదలకు కేటాయించిన స్థలాల్లో ఇళ్ల నిర్మాణానికి జులై 24న సిఎం జగన్ శంకుస్థాపన చేశారు. మే 26న పట్టాలు పంపిణీ చేసి జులై 8న ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని ప్రకటించినా కొన్ని అవాంతారాలను అధిగమించి జులై 24న శంకుస్థాపన చేశారు. అయితే ఆగస్టు 3న హైకోర్టు స్టే విధించింది. దీంతో ఇళ్ల నిర్మాణం నిలిచిపోయింది. అమరావతిపై పట్టు సాధించేందుకు సిఎం జగన్ ఇళ్ల స్థలాల పంపిణీని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నా ఆచరణలో అనేక ఇబ్బందులు ఎదురయ్యాయి. తమకు గత మూడేళ్లుగా రాజధానిలో ఇళ్లు నిర్మించి ఇస్తామని ఆశపెట్టి ఇప్పుడు ఎటూకాకుండా చేశారని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు ప్రత్యామ్నాయంగా స్థానికంగా ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని లబ్ధిదారులు కోరుతున్నారు. కానీ ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేయకుండా సుప్రీంకోర్టులో సానుకూల ఉత్తర్వుల కోసం వేచి ఉండటం వల్ల తమకు ఇప్పట్లో ఇళ్లు దక్కే అవకాశం లేదని లబ్ధిదారులు ఆందోళనలో ఉన్నారు.



నోటిసు

కార్యనిర్వాహక ఇంజనీరు వారి కార్యాలయం,
కృష్ణా పశ్చిమ విభాగము, తెనాలి.

నోటిసు నెం.ఇఇ/కె.డబ్లూ.డి /తెనాలి/ఆక్రమణలు/ నోటిసు -1 తేది. 29 .08.2023.

శ్రీమతి/శ్రీ .... తండ్రి/భర్త .... అను మీరు కార్య నిర్వాహక ఇంజనీరు, కృష్ణా పశ్చిమ విభాగము, తెనాలి వారి పరిధిలోని .... మండలం, ... గ్రామము నందు ఉన్న జల వనరుల శాఖకు సంబంధించిన కృష్ణా పశ్చిమ విభాగము ప్రధాన కాలువ/బ్రాంచ్ కాలువ .... మీద జలవనరుల శాఖ కు సంబంధించిన స్థలము అక్రమముగా ఆక్రమించి అక్రమ నిర్మాణము చేసి ఉన్నారు. మీరు ఆక్రమించిన స్థలము జలవనరుల శాఖకు సంబంధించిన నీటి వనరులుగా వర్గీకరింపబడియున్నది.

సదరు మీరు ఆక్రమించిన స్థలము మరియు కట్టడము గౌ|| ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత న్యాయస్థానము వారి ఆదేశములు WP.No.140 ఆఫ్ 2022 & 22 ఇతర WPs/PILs, WP(PIL) No.108 ఆఫ్ 2022 & 27 ఇతర WPs/PILs/WAs మరియు WP.No.11983 ఆఫ్ 2013 & 3 ఇతర WPs మరియు ఆర్డర్ WP(PIL) No.173 ఆఫ్ 2022 నందు మరియు WP. No.11494 ఆఫ్ 2023 ప్రకారము తొలగించవలసియున్నది. తదుపరి గౌ|| సుప్రీమ్ కోర్ట్ ఆఫ్ ఇండియా, న్యూ ఢిల్లీ వారి ఆదేశములు CA.No.4787/2001 మరియు 1251 ఆఫ్ 2006 ప్రకారము మీరు చేసిన ఆక్రమణలు చట్ట విరుద్ధము అని తెలియజేయడమైనది. తదుపరి సెక్షన్ నెం.38 ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ నీటి పారుదల, వినియోగ మరియు ఆయకట్టు అభివృద్ధి చట్టం 1984 (AP Irrigation, Utilization and Command Area Development Act, 1984) ప్రకారము నీటి వనరుల అక్రమ ఆక్రమణ/అక్రమ కట్టడం నిషిధము. తదుపరి గౌ|| ప్రధాన భూ పరిపాలనా కమిషనర్, ఆంధ్ర ప్రదేశ్ వారి ఉత్తర్వులు CCLA's Ref.REV02-25/2/2022 O/o CCLA మంగళగిరి తేది: 04.07.2023, శ్రీయుత జిల్లా కలెక్టర్, గుంటూరు వారి ఆదేశములు లేఖ సంఖ్య: Rc.No.3/2023/lands-E4 తేది: 15.07.2023 ప్రకారము మీరు చేసిన ఆక్రమణ/అక్రమ కట్టడం నిర్మాణము చట్ట విరుద్ధము గాను మరియు న్యాయ విరుద్ధము అని తెలియజేయడమైనది. కావున, మీరు ఆక్రమించబడియున్న నీటి వనరులకు సంబంధించిన స్థలము/అక్రమ కట్టడము ఈ నోటిసులు అందిన 07 దినముల లోపల మీరు ఆక్రమించిన నీటి వనరుల స్థలము/అక్రమ కట్టడము వెంటనే తొలగించవలసినదిగా ఆదేశించడమైనది. అట్లు మీరు తగు చర్య తీసుకోనని యడల మీ పై సెక్షన్ నెం.38 ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ నీటి పారుదల, వినియోగ మరియు ఆయకట్టు అభివృద్ధి చట్టం 1984 (AP Irrigation, Utilization and Command Area Development Act, 1984) ప్రకారము సంబంధిత సెక్షన్లో పొందుపరచబడిన అధికారములను అనుసరించి మరియు అమలులో ఉన్న ఇతర చట్ట నిబంధనల ప్రకారము/గౌ|| ఉన్నత న్యాయస్థానముల ఆదేశముల ప్రకారము తగు చర్యలు తీసుకొనబడునని తెలియజేయడమైనది.

కార్యనిర్వాహక ఇంజనీరు,
కృష్ణా పశ్చిమ విభాగము, తెనాలి.

నకలు శ్రీ యుత పర్యవేక్షక ఇంజనీర్, ఇరిగేషన్ సర్కిల్, గుంటూరు వారికి తగు సమాచారము మరియు తదుపరి చర్య నిమిత్తం సమర్పించడమైనది.
నకలు తహశీల్దార్, ... మండలం వారికి సమాచారం మరియు తగు చర్యల నిమిత్తం పంపడమైనది.

కార్యనిర్వాహక ఇంజనీరు,
కృష్ణా పశ్చిమ విభాగము, తెనాలి.
29/8/2023

తాడేపల్లిలో పేదలకు అధికారులిచ్చిన నోటీసు

నోటీసులపై సిపిఎం ఆగ్రహం

పిడబ్ల్యూడి కట్టలపై నివాసముంటున్న పేదలను ఖాళీ చేయించడం అన్యాయం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబురావు

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న సి.హెచ్.బాబూరావు

గత అనేక సంవత్సరాలుగా పి.డబ్ల్యూ.డి కట్టలపై నివాస ముంటున్న పేదల ఇళ్ళను తొలగించటానికి జిల్లా వ్యాప్తంగా నోటీసులు జారీచేయడాన్ని సిపియం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సి. హెచ్. బాబూరావు అన్నారు. కోర్టు ఆదేశాల పేరుతో నోటీసులిచ్చి, వారం రోజుల్లో వెళ్ళిపోవాలని ఆదేశించడం సరికాదన్నారు. శనివారం బ్రాడ పేటలోని పార్టీ కార్యాలయంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యన్.భావన్నా రాయణ అధ్యక్షతన జిల్లా కమిటీ విస్తత సమావేశం జరిగింది. బాబురావు మాట్లాడుతూ కేంద్రంలో బి.జె.పి అధికారంలోకి వచ్చాక నిత్యజీవి తావసర సరుకుల ధరలు, పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ధరలు పెరిగిపోయాయని, ఫలితంగా ప్రజలు దుర్భరజీవితాలను గడుపు తున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు పట్టు కొమ్మలుగా వున్న ప్రభుత్వరంగ సంస్థలను కారుచౌకగా కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. దేశంలో మైనార్టీలపై దాడులు పెరిగాయని, మణిపూర్‌లో మైనార్టీలనూ దాడులు, అత్యాచారాలు జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టీపట్టనట్లు వ్యవహరిస్తుందన్నారు. సిపియం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సర్దుబాటు ఛార్జీలు, ట్రూఅప్ ఛార్జీలు, ఇంధన సర్‌ఛార్జీల పేరుతో విద్యుత్ ఛార్జీలు పెంచిందని, పెంచిన విద్యుత్ ఛార్జీలను ఉపసంహరించుకోవాలని, లేనిచో ఐక్యంగా ఉద్యమిస్తామన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించే ప్రతి పాదన విరమించుకోవాలన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో 20వేల కుటుంబాలు ప్రభుత్వ భూముల్లో గత అనేక సంవత్సరాలుగా ఇళ్ళు వేసుకుని నివాసముంటున్నారని, వారికి ఇళ్ళ పట్టాలు మంజూరు చేయాలని కోరారు. సాగర్ ఆయకట్టుకు నీరు లేక వ్యవసాయం ప్రశ్నార్ధకంగా

2లో

టిడిపి ర్యాలీపై పోలీసు కేసు

2లో

టిప్పర్ చక్రాల కింద నలిగిపోయిన బాలుడి మృతదేహం

చిన్నారిని చిదిమేసిన టిప్పర్

ప్రజాశక్తి-తాడేపల్లి

ఉండవల్లి సెంటర్‌లోని స్క్యూబ్రిడ్జిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదేళ్ల బాలుడు అక్కడికక్కడే మృతిచెందాడు. ఇది చూసిన తాత గుండె తల్లడిల్లిపోయింది. తాడేపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... పట్టణంలోని నెహ్రూ బొమ్మ సెంటర్ యాదవపాలెంలో నివాసం ఉండే గౌరుబోయిన నాగరాజుకు ఇద్దరు సంతానం. నాగరాజు కుమారుడు కృష్ణచైతన్య (5) సీతానగరం రామకృష్ణ మిషన్ స్కూల్లో యుకెజి చదువుతున్నాడు. చైతన్యకు జ్వరంగా ఉందని ఉపాధ్యాయులు గమనించి విద్యార్థి తాత తాళ్ల నాగరాజుకు సమాచారం ఇచ్చారు. మనవడిని ఇంటి తీసుకొద్దామని పాఠశాలకు వెళ్లి బైక్‌పై వస్తున్న క్రమంలో ఉండవల్లి సెంటర్ స్క్యూబ్రిడ్జి వద్ద వెనక నుంచి టిప్పర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో కృష్ణచైతన్య అక్కడికక్కడే మృతిచెందాడు. తాతకు గాయాలయ్యాయి. బాలుని తండ్రి నాగరాజు ఓ ప్రైవేటు కంపెనీలో చిరు ఉద్యోగి. తాత తాపీ మేస్త్రి. బాలుడు

2లో

సమావేశంలో మాట్లాడుతున్న చలసాని శ్రీనివాసరావు, వేదికపైన సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు

మళ్లీ ప్రత్యేక పోరు

- రాష్ట్రానికి బిజెపి నమ్మక ద్రోహం
- బిజెపికి ఎవరు మద్దతిచ్చినా ఓడించండి
- ప్రత్యేక హోదా ఉద్యమం ఆగదు

సాధన సమితి అధ్యక్షులు చలసాని శ్రీనివాస్

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక తరగతి హోదా, విభజన హామీల సాధనకు జరిగే ఉద్యమం ఆగదని ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి అధ్యక్షులు చలసాని శ్రీనివాస్ అన్నారు. సిపియం, సిపిఐ, కాంగ్రెస్ నాయకులతో కలిసి శనివారం కొత్తపేటలోని మల్లయ్యలింగం భవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విభజన హామీలు అమలు చేయకుండా బిజెపి రాష్ట్రానికి నమ్మకద్రోహం చేసిందన్నారు. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి హోదా సాధించటంలో ప్రధాన పార్టీలు అయిన వైసిపి, టిడిపి, జనసేన విఫలం

2లో

రోగుల వద్దకే వెళ్లండి

వైద్యులకు సూపరింటెండెంట్ సూచన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రి అత్యవసర విభాగానికి ప్రాణప్రాయ స్థితిలో ఉన్న రోగుల వద్దకు నేరుగా ఏమర్జన్సీ వైద్యులు వెళ్లి వైద్య సేవలు అందించాలని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. అత్యవసర విభాగాన్ని శనివారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ క్యాజువాల్టికి ఇద్దరు సిఎంఒలను నియమించామని రోగులకు అందుబాటులో ఉంటూ బాధ్యత గా పని చేయాలనీ ఆయన ఆదేశించారు. రోగుల వద్దకు నేరుగా వైద్యులు వెళ్లి వైద్యం

2లో

అత్యవసర విభాగంలో వైద్యులతో మాట్లాడుతున్న సూపరింటెండెంట్

వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలి

ప్రజాశక్తి -మంగళగిరి

ఈనెల 18 నుండి 22 వరకు ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న సమయంలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కలిగించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపాక సురేష్ మాదిగ డిమాండ్ చేశారు. శనివారం మంగళగిరి అంబేద్కర్ సెంటర్ వద్ద మూడు రోజులుగా జరుగుతున్న రిలే నిరాహారదీక్షల మద్దతు తెలిపి మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలైన వైసిపి టిడిపి ఎంపీలందరూ పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ పై మాట్లాడి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ గుంటూరు జిల్లా అధికార ప్రతినిధి చందోలు విక్టర్ పాల్ మాదిగ కలకోటి నాగేశ్వరావు మాదిగ,అద్దేపల్లి నాగేశ్వరావు మాదిగ,నతానీలు మాదిగ శ్యామల,గుండు మెడ నాగేంద్రం, పాత కోటి భాస్కర్,రాజేష్ స్వర్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాలసోమిరెడ్డిని సన్మానిస్తున్న వైసిపి నాయకులు

వైసిపి పట్టణ అధ్యక్షులుగా వేణుగోపాలసోమిరెడ్డి

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణ వైసిపి అధ్యక్షులుగా బుర్రముక్కు వేణుగోపాలసోమిరెడ్డి మరోసారి నియమితులయ్యారు. ఆ మేరకు సిఎం జగన్ తన కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ చేశారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా క్రిష్టియన్‌పేట వైసిపి కార్యాలయంలో ఆ పార్టీ వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు ఆయన్ను ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి బొకె అందజేశారు. ఈ సందర్భంగా వేణుగోపాలసోమిరెడ్డి మాట్లాడుతూ తనకు ఈ పదవి అప్పగించిన సిఎంకు, స్థానిక ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. 2024 ఎన్నికల్లో అందరం కలిసి జగన్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్ ఇ.డేవిడ్‌రాజు, ఎం.వెంకటరామిరెడ్డి, ఎం.వెంకటేశ్వరరావు, సిహెచ్.దుర్గారావు, ఎం.ప్రకాష్, డి.అనిల్, బి.దాసు, ఎస్‌బి రసూల్, సంపూర్ణ పార్వతి, టి.మహేష్‌రెడ్డి, రుక్మాంగరెడ్డి, కె.రమేష్, సిహెచ్.మధు, జె.కృష్ణారెడ్డి, దయారాజు పాల్గొన్నారు.

ఆర్‌బికె సిబ్బంది ఈ - కేవైసి పూర్తి చేయాలి

ప్రజాశక్తి-తెనాలి

ఆర్బీకే సిబ్బందితో మాట్లాడుతున్న డిఎఓ

రైతు భరోసా కేంద్రాల సిబ్బంది ఈ కేవైసి ప్రక్రియ ఈ నెలా ఖరులోగా పూర్తి చేయా లని జిల్లా వ్యవసా యాధి కారి నున్నా వెంకటే శ్వర్లు ఆదేశించారు. రూరల్ గ్రామం ఎరుకల పూడిలో పర్యటించిన ఆయన ఈ కేవైసి ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు భరోసా కేంద్రాల సిబ్బందితో మాట్లాడుతూ ఆర్బీకేల ద్వారా విరివిగా ఎరువులు విక్రయించాలన్నారు. పిఎం కిసాన్ ఈకెవైసి ప్రక్రియ పెండింగ్‌లో ఉన్నవారు మీ సేవా కేంద్రాల ద్వారా అ ప్రక్రియ పూర్తి చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు ఎన్.ఉషా రాణి, మండల వ్యవసాయాధికారి జి.ప్రేమ్‌సాగర్, ఏఈవో మోహన్, విఏఏలు మణిదీపిక, వాణి, మోనిక, పాల్గొన్నారు.

శివాలయంలో పాలక మండల సమావేశం

ప్రజాశక్తి -పెదకాకాని రూరల్ : పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి దేవాలయం ధర్మకర్త మండలి చైర్మన్ అడ్మిషన్ అమ్మిశెట్టి శివ శంకర్రావు సమావేశం నిర్వహించినట్లు ఆలయ సహాయ కమిషనర్ ఎన్.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం నిర్వహించిన సమావేశములో ఎజెండాలోని వివిధ అంశాలను చర్చించి తీర్మానించినట్లు తెలిపారు.

పంటల బీమా ప్రభుత్వమే ఉచితంగా నమోదు చేయాలి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పంటల బీమాను ప్రభుత్వమే ఉచితంగా నమోదు చేసి నష్టపోయిన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని ఎపి రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు కామినేని రామారావు, వై.రాధాకృష్ణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పల్నాడు విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీమా నమోదు ప్రక్రియను ప్రైవేటు కంపెనీలకు అప్పగించడం ద్వారా రైతుల కంటే కంపెనీలకు లాభాలు చేకూర్చుతుందన్నారు. బీమా పరిహారంలో 12.5 శాతం ప్రీమియం ప్రభుత్వం చెల్లిస్తుందని ఇందులో ఖరీఫ్ పంటలకు 2 శాతం, రబీ పంటల కు 1.5 శాతం వాణిజ్య పంటలకు 5 శాతం రైతులు చెల్లించాల్సి వస్తుందన్నారు. మిగిలిన శాతాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం ప్రీమియం చెల్లిస్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత పంటల బీమా పథకం అమలు చేస్తామని చెప్పిన నేపథ్యంలో రైతులు చెల్లించవలసిన ప్రీమియం కూడా రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వమే బీమా అమలు జరుపుతామని ప్రీమియం ప్రైవేటు కంపెనీలకు చెల్లించలేదన్నారు. దీనికి గాను కేంద్ర ప్రభుత్వం ఇవ్వవలసిన సగం ప్రీమియం వాటాను కూడా రాష్ట్రానికి చెల్లించలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని పంటలకు బీమా చేయకుండా కొన్నింటిని మినహాయించిందని నీటి వసతి ఉన్న భూముల లో వేసిన పంటలకు బీమాను మినహాయించిందన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోయినా బీమాపరిహారం అందలేదన్నారు. కంపెనీలు ఆ ఏడాదిలో వచ్చిన ప్రీమియం నగదు నుండే నష్టపోయిన రైతులకు కొద్ది పాటి బీమా పరిహారాన్ని ఇస్తున్నారన్నారు. వసూలు చేస్తున్న ప్రీమియానికి రైతులకు ఇస్తున్న పరిహారాన్ని మినహాయిస్తే బారీ మొత్తంలో కంపెనీలు లాభాలు పొందుతున్నాయని ప్రీమియం కంటే ఎక్కువ మొత్తం లో బీమా చెల్లించవలసి వస్తే నిబందనలపేరుతో పారదర్శకంగా వ్యవహరించకుండా రైతులకు బీమాను చెల్లించడంలేదని మండిపడ్డారు. రైతుల పంట నష్టాల నుండి కాపాడటం కోసం ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన పంటల బీమా, రైతుల కంటే కంపెనీలకు ఉపయోగపడుతుందన్నారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని, గ్రామంలో రైతులను యూనిట్‌గా తీసుకొని బీమా అమలు చేయాలన్నారు. దిగుబడుల ఆధారంగా బీమా పరిహారం చెల్లించాలని రైతుల అభిప్రాయలను పరిగణలోకి తీసుకొని వాతావరణ బీమాను వర్తింప చేయాలన్నారు. ప్రకృతి వైపరీత్యాల వలన నష్టపోయి , అప్పుల పాలై ఆత్మహత్య లు చేసుకుంటున్న రైతుల ను బీమా పరిహారం ఇవ్వడం ద్వారా రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

మళ్లీ ప్రత్యేక పోరు

(మొదటిపేజీ తరువాయి)

అయ్యాయన్నారు. 25 ఎంపి సీట్లు ఇస్తే హోదా తెస్తానన్న జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక కేంద్రం వద్ద తన మెడలు వంచారన్నారు. ఒకప్పుడు జాతీయ స్థాయిలో చక్రం తిప్పిన చంద్రబాబు ప్రత్యేక హోదా విషయంలో మౌనం వహించటం బాధాకరమన్నారు. పాచిపోయిన లడ్డూ అన్న పవన్ కళ్యాణ్ బిజెపి చేతిలో బంధీగా మారటం ఆవేదన కలిగిస్తుందన్నారు. హోదా వస్తే రాష్ట్రం అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కును అమ్ముతున్నా, కడప ఉక్కు ఇవ్వబోమన్నా, రాజధానికి, పోలవరానికి నిధులు ఇవ్వకపోయినా అధికార, ప్రతిపక్షాలు నోరు మెదపట్లేదని విమర్శించారు. గుజరాత్‌కు లక్షల కోట్లు రాయితీలు ఇస్తూ అభివృద్ధి చేస్తున్నారని, ఏపిపై మాత్రం తీవ్ర వివక్షత ఎందుకని ప్రశ్నించారు.వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీ అయినా భజన పరుల్ని, బానిసల్ని పంపొద్దని ఆయన కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ మోదీ రాష్ట్రానికి ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా మోసం చేశారని విమర్శించారు. రాష్ట్ర భవిష్యత్ కోసం జరిగే హోదా సాధన ఉద్యమానికి ప్రజలు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. సిపియం నగర కార్యదర్శి కె.నళినీకాంత్ మాట్లాడుతూ విభజన హామీల్లో భాగమైన కడప ఉక్కు నిర్మాణానికి ముందుకు రాని కేంద్రం, త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కును తెగనమ్ముతుందని మండిపడ్డారు. గత 9 సంవత్సరాలుగా రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తుందన్నారు. కాంగ్రెస్ నగర అధ్యక్షులు ఉస్మాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదాపైనే మొదటి సంతకం చేస్తామని రాహుల్‌గాంధీ ఇప్పటికే ప్రకటించారని గుర్తు చేశారు. సమావేశంలో హోదా సాధన సమితి జిల్లా అధ్యక్షులు పి.వి.మల్లిఖార్జునరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ నరసింహారావు, నాయకులు ఖాజావలి, కోటా మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.ు.

రోగుల వద్దకే వెళ్లండి

(మొదటిపేజీ తరువాయి)

అందించాలని ఆయన కోరారు. మా దగ్గరకు వస్తే వైద్యం చేస్తామని చెప్పడం సహేతుకంగా ఉండదని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్యం సురక్ష పేరిట ఇంటింటికి వైద్యం అందించే విధంగా చర్యలు చేపడుతుంటే ఆసుపత్రి వైద్యులు మాత్రం రోగులే వైద్యుల వద్దకు రావాలని కోరుకోవడం మానవత్వం అనిపించుకోదని ఆయన హితవు పలికారు. మా దగ్గరకు వస్తే వైద్యం చేస్తామని చెప్పడం భావ్యం కాదన్నారు. ఎమర్జెన్సీ విభాగంలో గుంపులు, గుంపులుగా లేకుండా చూడాలని ఆయన అన్నారు. ఏమర్జన్సీ వైద్యులు, సి యం ఓ లు బాధ్యత తీసుకుని పని చేయాలనీ ఆయన సూచించారు. రోగులకు అద్భుతమైన వైద్యం అందించి ఆసుపత్రి కి మంచి పేరు తీసుకుని రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో సివిల్ సర్జన్ ఆర్ యం ఓ డాక్టర్ సతీష్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశ సజని పాల్గొన్నారు.

చిన్నారిని చిదిమేసిన టిప్పర్

(మొదటిపేజీ తరువాయి)

మృతిచెందడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతదేహాన్ని మంగళగిరి ప్రభుత్వాసుపత్రి పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నోటీసులపై సిపిఎం ఆగ్రహం

(మొదటిపేజీ తరువాయి)

మారిందని, ఈ ప్రాంతంలో రైతుల ఋణాలు రద్దు చేయాలని కోరారు. అలాగే కౌలు రైతులకు యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా గుర్తింపు కార్డులిచ్చి, పంట ఋణాలు మంజూరు చేయాలన్నారు. డెల్టా ప్రాంతంలో దళిత వాడలకు స్మశాన వాటికలకు స్థలాలు చాలట్లేదని, వెంటనే స్మశానాలు కేటాయించాలని కోరారు. సమావేశంలో సిపియం జిల్లా నాయకులు వై.నేతాజి, ఎమ్.రవి, ఇ.అప్పారావు, యస్.యస్.చెంగయ్య, కె.నళీనికాంత్, బి.కొటేశ్వరి, ఎమ్.ఎ.ఛిస్టీ, బి.వెంకటేశ్వర్లు. డి.వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవజాత శిశుకేంద్రాల ఆధునీకీకరణ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రి లో రూ.75 లక్షల తో నవజాత శిశు కేంద్రాలను ఆధునీకరిస్తున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. శనివారం నవ జాత శిశుచికిత్స కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో జరుగుతున్న పనులపై ఇంజనీరింగ్ శాఖ అధికారుల తో ఆయన సమీక్ష చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ యన్ ఐ సి యు, ఎస్ ఐ సి యు లలో ఇప్పటి వరకు 20 పడకలు ఉన్నాయని వాటిని ఒక్కొక్క విభాగానికి 40 పడకల సామర్థ్యాన్ని పెంచు తున్నామని ఆయన చెప్పారు. దానికి తగ్గట్టుగా సిబ్బందిని కూడా నియామకాలు చేపడుతు న్నామని ఆయన తెలిపారు. హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ జె నివాస్ శుక్రవారం కలవడం జరిగిందని కొత్తగా చేపట్టిన పనుల గురించి వివరించ్చినట్లు ఆయన చెప్పారు. కొత్తగా నలుగురు వైద్యులు, 14 మంది నర్సులతో పాటు మిగతా సిబ్బంది ని నియమించు కునేందుకు అవకాశం కల్పించారని త్వరలోనే ఆ పోస్టుల భర్తీ చేయనున్నట్లు ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రి అభివద్ధి కోసం కొట్లాది రూపాయలను ప్రభుత్వం ఖర్చు పెడుతుందని ఆయన అన్నారు. రోగుల కోసం వైద్యులు నిబద్ధత సేవలు అందించాలని ఆయన సూచించారు. సివిల్ సర్జన్ ఆర్ యం ఓ డాక్టర్ సతీష్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశా సజని పాల్గొన్నారు.

టిడిపి ర్యాలీపై పోలీసు కేసు నమోదు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు శనివారం సాయంత్రం ర్యాలీ నిర్వహించారు. పోలీసుల ఆంక్షలను చేధించుకుని ముందుకు దూసుకువెళ్లారు. పెద్ద సంఖ్యలో ర్యాలీలో మహిళలు పాల్గొన డంతో పోలీసులు నియంత్రించలేకపోయారు. దీంతో బారికెడ్లు తోసుకుంటూ వెళ్లిన వారిపై కేసులు నమోదు చేశారు. ఎటువంటి అనుమతిలేకుండా ర్యాలీ నిర్వహించి సెక్షన్ 30 నిషేధాజ్ఞలు ఉల్లంఘించి సుమారు 500 మంది పురుషులు మహిళలు టిడిపి నాయకులతో కలిసి ర్యాలీలోపాల్గొన్నందుకు కేసు నమోదు చేసినట్టు పట్టాభిపురం పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా, చంద్రబాబుకు అనుకూలం గా నినాదాలు చేస్తూ నల్లవస్త్రాలు ధరించి ర్యాలీలో పాల్గొన్న వారిపై నిషేధాజ్ఞలు ఉల్లంఘన నేరం కింద కేసు నమోదు చేశారు. శుభం కళ్యాణమండపం వస్తున్న ర్యాలీని తాము సాయిబాబా రోడ్ వద్ద ఎన్టీఆర్ బొమ్మ సెంటర్ వద్ద బారికేడ్ ను ఏర్పాటు చేసి ర్యాలీ ఆపమని కోరగా వారు లెక్కచేయకుండగా ముందుకు వెళ్ళుటకు ప్రయత్నించి అక్కడున్నటువంటి పోలీసు సిబ్బందిని దౌర్జన్యముగా బల ప్రయోగముతో విధులలో ఉన్న పోలీసు వారిని తోసివేసి కొరిటిపాడు మీదగా లాడ్జ సెంటర్కు వెళ్లిపోయినారని, నిషేధాజ్ఞలు ఉల్లంఘించారని ట్రాఫిక్కు అంత రాయం కలిగించినందుకు కేసు నమోదు చేసినట్టు సిఐ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. అలాగే ర్యాలీలో భాగంగా డిజె బాక్సులు ఉపయోగించిన బి.బాలకృష్ణ అలియాస్ బాలు షేక్ మస్తాన్ మొగిలి సాంబశివరావులను అదుపులో తీసుకొని 30 పోలీస్ యాక్ట్ నిషేధాజ్ఞలు ఉల్లంఘించి నందున కేసు నమోదు చేశారు.

దళిత ఉద్యమ శిఖరం బొజ్జ తారకం

ప్రజాశక్తి-గుంటూరు

దళిత బహుజన హక్కుల సాధనకు, హక్కుల పరిరక్షణకు మహాత్మ జ్యోతిరావుపూలే, అంబేద్కర్ సిద్ధాంతాలను అణగారిన కులాలకు చేరువ చేసిన ఉద్యమ శిఖరం బొజ్జ తారకం అని బీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ల ప్రకాష్ తెలిపారు. శనివారం అరండల్‌పేటలోని బీమ్ భారత్ కార్యాలయంలో బొజ్జ తారకం ఏడవ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. దొడ్డ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాగళ్ల ప్రకాష్ మాట్లాడుతూ తరతరాలుగా అసమానతలకు గురైన ప్రజల్ని చైతన్యవంతం చేసేందుకు తన న్యాయవాద వృత్తినే ఆయుధంగా చేసుకున్నారన్నారు. కార్యక్రమంలో బీమ్‌సేన సేవాదళ్ అధ్యక్షులు నల్లపు నీలాంబరం, దళిత బహుజన పరివర్తన సంఘం రాష్ట్ర అధ్యక్షులు జె.శ్రీకాంత్, బీమ్ భారత్ నాయకులు జల్ది మోహన్, బి.విల్సన్‌రాజ్, రావినూతల కమల కుమారి పాల్గొన్నారు.

బొజ్జ తారకం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

గుంటూరు జిల్లాలో రూ.26.2 కోట్లు కాపు నేస్తం

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కాపు నేస్తం పథకం ద్వారా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలకు చెందిన మహిళలకు ఆర్థిక సాయం అందించడంతో పాటు, వారిని ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా బలోపేతం చేసి జీవన ప్రమాణాలు పెంచడం కోసం సిఎం జగన్మోహన్‌రెడ్డి విశేష కృషి చేస్తున్నారని జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అన్నారు. శనివారం సిఎం తూర్పు గోదావరి జిల్లా నిడదవోలులో వైయస్సార్ కాపు నేస్తం నాల్గవ విడత ఆర్థిక సాయాన్ని నేరుగా లబ్దిదారుల ఖాతల్లో జమ చేసే కార్యక్రమాన్ని గుంటూరు కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరం నుండి జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినా, నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు , ఆప్కో చైర్మెన్ గంజి చిరంజీవి, జీడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ రాతంశెట్టి సీతారామంజనేయులు , కుమ్మరి, శాలివాహన కార్పొరేషన్ ఛైర్మన్ మండేపూడి పురుషోత్తం, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల సహాయక కార్పోరేషన్ చైర్ పర్సన్ ముంతాజ్ పఠాన్, జిఎంసి డిప్యూటీ మేయర్ సజీలతో కలిసి పాల్గొన్నారు. అనంతరం జిల్లాలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కాపునేస్తం నాల్గవ విడత కింద అర్హులైన 17,347 మంది లబ్దిదారులకు రూ.26.2 కోట్ల మెగా చెక్కును అందచేశారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డీడీ మధుసూధన రావు, సిపిఓ శేషశ్రీ , బీసీ కార్పొరేషన్ ఈడీ దుర్గాబాయి , చేనేత జౌళి శాఖ ఏ.డి వనజ , లబ్దిదారులు పాల్గొన్నారు.

మెగా చెక్కు అందచేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్, ఇతర ప్రజాప్రతినిధులు

మెగా సెల్ఫీ ఏర్పాట్లు పరిశీలించిన కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

ఇండియన్ స్వచ్ఛ లీగ్ 2.0లో భాగంగా ఆదివారం స్థానిక బి.ఆర్.స్టేడియంలో 3 వేల మందితో మెగా సేల్ఫీ క్యాంప్ నిర్వహిస్తున్నామని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. శనివారం మెగా సెల్ఫీ ఏర్పాట్లను కమిషనర్ పరిశీలించారు. నగర ప్రజలు ఈ క్యాంప్‌లో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమం ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఇండియన్ స్వచ్ఛ లీగ్ 2.0 లో విస్తతంగా ప్రజలు పాల్గొని, తమ ఫోన్ ద్వారా సెల్ఫీ తీసి యాప్‌లో అప్ లోడ్ చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వం నిర్వహించే స్వచ్ఛ సర్వేక్షణ్ లో గుంటూరు నగరానికి మరోసారి జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందన్నారు. పర్యటనలో డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, టి.వెంకట కష్ణయ్య, కార్పొరేటర్ మీరావలి, ఎస్.ఈ. భాస్కర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలి : పురపాలక సంఘం ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో ఇండియన్ స్వచ్ఛతా లీగ్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ ఇండియన్ స్వచ్ఛతా లీగ్ 2.0 నిర్వహణకు ఆదేశించిన నేపథ్యంలో ఫట్టణంలోని నెహ్రూ నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శానిటరి ఇన్‌స్పెక్టర్ ఎ.రామచంద్రరావు మాట్లాడుతూ పట్టణాన్ని చెత్త, ప్లాస్టిక్, కాలుష్య రహితంగా ఉంచాలన్నారు. దీనికి ప్రజలంతా సహకరించాలన్నారు. కార్యక్రమంలో నెహ్రూ నికేతన్ మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ దాసరి, వార్డు శానిటరి సెక్రటరీలు ఎస్.ప్రవీణ్‌కుమార్, డి.సాగరయ్య, ఎం.శాంతి, ప్రియదర్శిని, కె.సంధ్య, జి.చంద్రశేఖర్, వై.నాగమల్లేశ్వరరావు, జి.నాగేశ్వరరావు, జి.ప్రవీణకుమారి, పి.శాంతకుమారి, కె.శ్రీనాద్, కె.సురేష్, నగరదీపికలు పాల్గొన్నారు.

అధికారులకు సూచనలు చేస్తున్న కమిషనర్

25 వరకు గడువు పొడిగింపు

ప్రజాశక్తి- రెంటచింతల : నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్షకు దరఖాస్తు చేసుకునే గడువును ఈ నెల 25వ తేదీ వరకు పొడిగించినట్లు ఎంఈఓ -2 శివ నాగేశ్వరరావు తెలిపారు. పరీక్ష రుసుము చెల్లించి ప్రింటెడ్ నామినల్ రోల్స్ ధ్రువీకరణ పత్రాలను ఈ నెల 28వ తేదీలోగా డీఈఓ కార్యాలయంలో అందజేయాలన్నారు. పరీక్ష అన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో డిసెంబర్ 3న జరుగుతుందన్నారు. పరీక్షలో ఎంపికైన ఒక్కో 9వ తరగతి విద్యార్థికి ఏడాదికి రూ.12,000 చొప్పున నాలుగేళ్ల పాటు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఈ ఏడాది రాష్ట్రానికి 4087 ఉపకారవేతనాలు కేటాయించిందన్నారు.

రెజ్లింగ్ పోటీలకు క్రీడాకారులు ఎంపిక

ప్రజాశక్తి - రెంటచింతల : ఉమ్మడి గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14 అండర్ 17 రెజ్లింగ్ మండల స్థాయి ఎంపికలు జరిగాయి రెంటచింతల లోనే ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు అథ్లెటిక్స్ ఈవెంట్స్ కు సెలెక్ట్ అయ్యారు. అండర్ -14 లో 600 మీటర్ల చరణ్, కార్తీక్ 400 మీటర్లు కార్తీకు, చరణ్ ఒకటి రెండు స్థానాల్లో నిలిచారు. అండర్ -17 లో3000 మీటర్ల రవి,భాను ప్రసాద్ 1500 మీటర్ల రవి, సంపత్ ఒకటి,రెండు స్థానాల్లో నిలిచినట్లు ప్రిన్సిపల్ ఏ మోహన్ తెలిపారు.

కొత్తరెడ్డిపాలెం రేషన్ షాపు డీలర్ పై కేసు నమోదు

ప్రజాశక్తి - చేబ్రోలు

కార్డుదారులకు రేషన్ పంపిణీ చేయకుండా అవకతవకలకు పాల్పడిన కొత్త రెడ్డిపాలెం డీలరు దానబోయిన శివపార్వతి పై సివిల్ మరియు క్రిమినల్ కేసులు నమోదయ్యాయని చేబ్రోలు తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. కార్డుదారులు ప్రతి నెల రేషన్ సక్రమంగా పంపిణీ చేయడంలేదని లబ్ధిదారులు ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. చేబ్రోలు మండలం కొత్త రెడ్డిపాలెం గ్రామంలోని చౌక డిపో డీలరు దానబోయిన శివ పార్వతి రేషన్ షాపు డోర్ నెంబర్ 1-101 లో ఉండాల్సిన దానిని అనధికారికంగా అదే గ్రామంలోని కొండవీటి డొంకలో మరో దుకాణము అద్దెకి తీసుకొని నిర్వహిస్తున్నట్లు సమాచారం తెలిసిందని తెలిపారు. శనివారం పౌరసరఫరాల అధికారులు మధ్యవర్తుల సమక్షంలో షాపు తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. పెద్దల సమక్షంలో దుకాణం తెరచి చూడగా విచారణలో సుమారు 61 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం వ్యత్యాసం ఉన్నట్లు కనుగొనబడినదని తెలిపారు. నిత్యవసర సరుకుల అవకతవకలకు పాల్పడుతున్నట్లుగా డీలర్ దానబోయిన శివపార్వతి చౌక డిపో నెంబర్ 0734033 అను వారిపై నిత్యావసర సరుకుల చట్టం 1955 ప్రకారం కేసులు నమోదు చేయడమైనదని తెలిపారు.

శిక్షణలో పాల్గొన్న మహిళలు

కుట్టుమిషన్ శిక్షణలో ఉత్సాహంగా మహిళలు

ప్రజాశక్తి-తాడేపల్లి

మహిళా నైపుణ్య శిక్షణా కేంద్రం ఆధ్వర్యంలో తాడేపల్లి మేకా అమరారెడ్డి భవన్‌లో జరుగుతున్న కుట్టుమిషన్ శిక్షణలో మహిళలు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా శనివారం కుట్టుమిషన్ శిక్షకురాలు ఎస్‌కె మస్తాన్‌బి, టీనేజ్ టైలర్స్ గంజి శ్రీనివాసరావు కుట్టుమిషన్‌లో కొన్ని మెళకువలను నేర్పించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు చింతా వెంకటరత్నం, గాదె సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

72 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి - గుంటూరు సిటీ

ప్రభుత్వం పేదలకు ఉచితంగా అందిస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేయగా విజిలెన్సు అధికారులు తనిఖీ చేసి 72 క్వింటాళ్ళ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. విజిలెన్సు ఇన్స్పెక్టర్ ఎం.శ్రీహరి రావు శనివారం తెలిపిన వివరాల ప్రకారం ఎటి అగ్రహారంలో పసుపులేటి రామకృష్ణ అనే వ్యక్తి శుక్రవారం రాత్రి కార్డు దారులకు పంపిణీ చేయవలసిన రేషన్‌ను అక్రమంగా నిల్వ చేసినట్లుగా వచ్చిన సమాచారం తో తనిఖీ చేసి పట్టుకున్నారు. పౌరసరఫరాల శాఖ కార్పొరేషన్ ముద్రల తో ఉన్న 50 కేజీలు గన్ని బస్తాలు 41తో పాటు 50 కేజీల తెల్ల బస్తాలలోకి మార్చిన 111 బస్తాల రేషన్ బియ్యం దొరికి నట్లు అధికారులు తెలిపారు. 150 ఖాళీ గోతాలు కూడా పక్కనే ఉన్నట్లు తెలిపారు. పసుపులేటి రామకృష్ణను విచారించగా గుంటూరు, చుట్టూ ప్రక్కల ప్రాంతాలలో రిటైల్‌గా తక్కువ రేటుకు బియ్యము సేకరించి సదరు ఇంటిలో నిల్వ చేసి కోళ్ల ఫారాలకు ఎక్కువ రేటుకు అమ్ముతున్నట్లు తెలిపారు నిత్యవసర సరుకులు చట్టం కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

సుబాబుల్ కర్రలోడు లారీ బోల్తా

ప్రజాశక్తి - నకరికల్లు

సుబాబుల్ కర్రలోడుతో వెళ్తున్న లారీ పొలాల్లో బోల్తా పడిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శివాపురం తండా నుండి సుబాబుల్ కర్ర లోడుతో వెళ్తున్న లారీ నకరికల్లు లోని లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం వద్ద గల మట్టి రోడ్డు నుండి వస్తుండగా లారీ టైరు పొలంలోకి దిగడంతో బోల్తా పడింది. ఈ సంఘటనలో ఎవరికి గాయాలు కాలేదు.

ప్రకటన

గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం సుద్దపల్లి గ్రామ కాపురస్తుడు మాదాల సాంబయ్య తండ్రి పెద్దిరాజు అనువారు చేబ్రోలు మండలం వేజెండ్ల గ్రామపంచాయతీ లోని వేజెండ్ల గ్రామం డి.నెం. 11 - 1 లో య.0. 50 సెంట్లు మాగాణి భూమిని, ది. 10-8-2023 న డాక్యుమెంట్ నెంబర్ 3010 / 2023 ప్రకారం కొనుగోలు చేసి ఉన్నారు. ఈ మాగాణి భూమి ఆర్ ఎస్ ఆర్ ప్రకారం ఈనం భూమిగా నమోదు అయి ఉన్నది. కావున పై సర్వే నంబర్ లోని వ్యవసాయ సాగు మాగాణి భూమి పై ఎవరైనా అభ్యంతరం ఉన్నయెడల శ్రీయుత చేబ్రోలు మండల తహసిల్దార్ కార్యాలయంలో ఆధారములతో 15 రోజులలో హాజరు కావలెను అని ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

ఇట్లు
మాదాల సాంబయ్య తండ్రి పెద్దిరాజు,
సుద్దపల్లి గ్రామం, చేబ్రోలు మండలం,
గుంటూరుజిల్లా.

మహారాజశ్రీ నర్సరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో
క్రెడిటార్ ఐ.పి. నెంబర్ 10/2022

బిట్వీన్ :
చెన్నుపాటి నాగేశ్వరరావు ... పిటీషనరు
మరియు
మాలెంపాటి వెంకట్రావు అండ్ అదర్స్ .... రెస్పాండెంట్స్

టు
R3 : కంచెర్ల మహాలక్ష్మమ్మ, భర్త : సుబ్బారావు, డోర్ నెం.1-13-4/15, 60 ఫీట్ రోడ్డు, జెండాచెట్టు దగ్గర, ప్రకాష్‌నగర్, నర్సరావుపేట, పల్నాడుజిల్లా.

సదరు పై నెంబరు పిటీషన్‌లో ఇందలి రెస్పాండెంట్స్ మీద ఐ.పి. దావా దాఖలు చేసి యున్నారు. సదరు పై నెంబరు ఐ.పి.లో ఆర్3 అయిన కంచెర్ల మహాలక్ష్మి గారికి శ్రీ కోర్టువారి ద్వారా మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను ఈ పిటిషన్ వ్యవహారం తెలిసి కూడా నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేస్తూ వున్నారు. సదరు శ్రీ కోర్టువారు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసు నిమిత్తం తెలియ పరచడమైనది. ది.27-4-2023వ తేదీన వాయిదా అయివున్నది. కనుక సదరు వాయిదా తేదిన ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, న్యాయవాదిగారి ద్వారా గానీ హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపుకొన వలెను.

శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో
వాయిదాతేది: 27-9-2023

శ్రీగిరిరాజు నాగేశ్వరరావు,
పిటీషనరు తరపు న్యాయవాది,
నర్సరావుపేట, పల్నాడుజిల్లా.
సెల్ : 94410 61262

మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం. 294/2018

1. దొప్పలపూడి శ్యామల వగైరాలు ... వాదులు
మరియు
1. దొప్పలపూడి రాజ్యం వగైరాలు... ప్రతివాదులు

To,
D3) భీమినేని ధనలక్ష్మి భర్త : సత్యనారాయణ, R/o, తుమ్మలపాలెం గ్రామం, ప్రత్తిపాడు మండలం, గుంటూరుజిల్లా.

పై నెంబరు దావాలో ఇప్పటికి అనేక పర్యాయములు పై కోర్టువారి నుండి నోటీసులు జారీ చేయించగా మీరు నోటీసులు తీసుకోని కారణంగా ఈ పేపరు ప్రకటన ద్వారా మీ యొక్క నోటీసు నిమిత్తం ది.29-9-2023కి వాయిదా అయివున్నది. కావున వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట మీరు స్వయంగా గానీ, వకీలుగారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 29-9-2023

బి.అనిల్‌కుమార్,
వాదుల తరపు అడ్వకేట్,
నరసరావుపేట.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ

ఇ-ప్రొక్యూర్‌మెంట్ షార్టు టెండరు నోటీసు

ఆర్.ఓ.సి.నెం.1878/2023/ఇ1 **ది. 15-09-2023**
నిట్ నెం.37/జే.టి.ఓ./2023-24

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ - సాధారణ నిధుల క్రింద మొత్తము 02 పనులకు ఈ దిగువ ఉదహరించిన తేదీల యందు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండరు పిలువబడినది.

మొత్తము పనులు : 02 నెం.లు **అంచనా వ్యయము : రూ.45.00 లక్షలు**
పని నెం.: 01 నుండి 02 లకు :

1. టెండరు షెడ్యూల్ డౌన్ లోడ్ కొరకు నిర్ణయించిన ప్రారంభతేది : ది.17-09-2023 ఉదయం గం.11.00 ని.ల నుండి
2. టెండరు షెడ్యూల్ డౌన్ లోడ్ కొరకు నిర్ణయించిన చివరితేది : ది.25-09-2023 ఉదయం గం.11.00 ని.ల వరకు
3. ప్రైస్ బిడ్ తెరచు తేది : ది.25-09-2023 మధ్యాహ్నం గం.02.00 ని.లకు

మిగతా వివరములకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ **http://www.apeprocurement.gov.in** చూడగలరు. మొబైల్ నెం. 9849907303

ఇట్లు
సం/- యు.శారదాదేవి, కమీషనర్,
మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ

సురేష్ ను సత్కరిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ వైవి నారాయణ

ఎంటర్ ప్రీనర్ షిప్ సైబర్ సెక్యూరిటీ పై అవగాహన

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

మండలంలోని జొన్నలగడ్డ గ్రామ పరిధిలో గల తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో సి.ఎస్.ఈ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థులకు ఇంజనీరింగ్ డే పురస్కరించుకుని ఎంటర్ ప్రీనర్ షిప్ సైబర్ సెక్యూరిటీ అనే అంశంపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు హాజరైన సి.ఈ.వి ప్రముఖ టెక్నాలజీస్ అతిథి అధ్యాపకులు సి.హెచ్ సురేష్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు కొత్త ఆవిష్కరణలు రూపకల్పన లు తయారు చేయాలని సూచించారు. సమాజ అభివృద్ధిలో ఇంజనీరింగ్ విద్యార్థులు కీలక పాత్ర పోషించాలన్నారు. లక్ష్య సాధనకు శ్రమించాల్సి ఉంటుందన్నారు. ప్రధానంగా సైబర్ నేరాలు అరికట్టేందుకు ఇంజనీరింగ్ విద్యార్థులు చేపట్టాల్సిన కార్యక్రమాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవి నారాయణ మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక యుగంలో సైబర్ నేరాలు అధికంగా జరుగుతు న్నాయని వాటిపై తమ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు సదస్సు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ రావెల సత్యనారాయణ , సిఎస్సి విభాగాధి పతి డాక్టర్ ఎం గోపాలకృష్ణ పాల్గొన్నారు.

బహుమతులు సాధించిన విద్యార్థులతో నాతాని వెంకటేశ్వర్లు తదితరులు

యువజన దినోత్సవ పోటీల్లో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

నరసరావుపేటలోని భువనచంద్ర టౌన్ హాల్లో శుక్ర వారం జరిగిన యువజన ఉత్సవాలు -2023 పోటీల్లో స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించి ప్రతిభ చాటారని కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంక టేశ్వర్లు అన్నారు. ఛాయాచిత్ర ప్రదర్శన పోటీలలో పథమ బహుమతి ఎస్.మధు శాలిని, ఫోక్ సాంగ్ పోటీలలో ప్రథమ బహుమతి శాంతి కుమారికి లభించినట్టు చెప్పారు. అదే విధంగా జి20 సదస్సు పై జరిగిన డిబేట్ పోటీల్లో పి.శ్రీహరి ద్వితీయ బహుమతి లభించిందన్నారు. ప్రతిభ చాటిన విద్యా ర్థులను అభినందించిన జెసి ఎ.శ్యాంప్రసాద్, ప్రశంశా పత్రాలు షీల్డ్ అందజేశారన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన అభినందన సభలో విద్యార్థులను అబి నందించారు.

మాచర్ల ఎంపిడిఒగా సరోజినీదేవి

ప్రజాశక్తి-విజయపురిసౌత్

మాచర్ల మండలం ఎంపీడీవో గా కె సరోజినీదేవి శనివారం నూతన బాధ్య తలు చేపట్టారు. ఆమె గతంలో మార్కా పురం ఎంపిడిఒ కార్యాలయంలో ఏవోగా పని చేస్తూ పదోన్నతి పొంది మాచర్ల ఎంపిడిఒగా వచ్చారు. ఎంపిడిఒ గా నూతన బాధ్యతలు స్వీకరించిన సరోజినీదేవికి కార్యాలయ సిబ్బంది అభినందించారు.

రైతులకు పరిహారం చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-యడ్లపాడు

చెక్కులు పంపిణి చేస్తున్న కౌలురైతుసంఘ జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ, ట్రాన్స్‌కో ఎఇ అవినాష్, రైతు సంఘం నాయకులు హరిబాబు

400 కె.వి సత్తెనపల్లి సబ్ స్టేషన్ నుండి 220 కె.వి ప్రత్తిపాడు సబ్ స్టేషన్ వరకు విద్యుత్ లైన్ లో కారిడార్ కింద భూమికి పరిహారం చెక్కు లను రైతులకు పరిహారం చెక్కులను ట్రాన్స్ కో ఎ.ఇ లింగారావు పాలెంలో అం దించారు. ఈ సందర్భంగా కౌలురైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ మాట్లాడుతూ ఏ ప్రాజెక్టు కింద భూమి పోయిన ముందుగా బాధితులకు పరిహారం చెల్లించాలన్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోక పోవడంతో రైతులు నాలుగేళ్ల పాటు అధికారుల చుట్టూ తిరగాల్సి వచ్చిందని, స్తంభాలకు, పంటల కు ఇచ్చిన పరిహారంతో పాటు కారిడారు కింద భూములకు కూడా పరిహారం చెల్లించక పోవడంతో రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటం నిర్వహించా మన్నారు. చివరకు కోర్టు కు కూడా వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. పోరాటంలో పాల్గొన్న రైతులకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎకరాకు ఆ ప్రాంతంలో ఉన్న భూమి రిజిస్ట్రేషన్ విలువ లో 10 శాతం నష్టపరిహారం చెల్లించారు. మొత్తం 18 ఎకరాలకు గాను ఎకరానికి రూ.1,15,000 చొప్పున 46 మంది రైతులకు రూ.20,70,000 పరిహారాన్ని అందించారు. మిగిలిన గ్రామాల్లో రైతులకు పరిహారాన్ని చెల్లించాలని రైతులు కోరారు. రెవిన్యూ శాఖ అధికారులు భూమి కొలతలను నిర్ధారించి కలెక్టర్ ద్వారా ట్రాన్స్ కో ఎస్ఇకు పంపిస్తే తాము వెంటనే పరిహారాన్ని అందిస్తామని ఎఇ తెలిపారు. కార్యక్రమం లో రైతు సంఘం నాయకులు గోగడ హరిబాబు , ఆలోకం సుబ్బారావు , నంబూరి శివరామకృష్ణ, తోకల కోటేశ్వరరావు , జరుగుల శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

'నామమాత్రపు సమీక్ష సమావేశాలొద్దు'

ప్రజాశక్తి-చిలకలూరిపేట

రాబోయే ఎన్నికల్లో ఓటర్ల చేర్పులు,మార్పుల గురించి, పోలింగ్ కేంద్రాల పరిశీలించడం, కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేసే విషయంలో అధికార పార్టీ ఏది చెబితే అదే స్థానిక నియోజక వర్గ స్థాయిలో అధికారులు చేస్తున్నారని, నామమాత్రపు సమీక్ష సమావేశాలను నిర్వహిస్తున్నారని సిపిఎం పట్టణ కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు విమర్శి:చారు. స్థానిక పండరీపురంలోని సిపిఎం కార్యా లయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో అన్ని అవకతవకలేనని విమ ర్శించారు. ఆయా వార్డుల ప్రజల అభిప్రాయాలు,అన్ని రా జకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకోకుండానే, ఒకవేళ తీసుకున్నా ఏదో నామమాత్రంగా తీసుకున్నారని అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాల యంలో నియోజకవర్గ ఇఆర్ఒ అధ్యక్షతన శుక్రవారం సాయంత్రం జరిగిన ఎన్నికల సమా వేశంలో పండరీపురంలో ఉన్న 150,151 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన రాజకీయ పార్టీలకు, స్థానికులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా మార్పు ఎట్లా చేశారో సమాధానం చెప్పాలని అన్నారు. ఇదే ఓటర్ల లిస్టును ఎన్నేళ్లుగా అమలు పరుస్తున్నారనేది అధికారులకే తెలియా లన్నారు. కొత్తగా ఓట్లను చేరుస్తున్నారే కానీ, చనిపోయిన వారు, రెండు పేర్లుగా నమోదైన వారిని, అడ్రసు లేని వారిని,గుర్తింపు లేని ఓట్లని తొలగించ కుండా ఏదో కంటి తుడుపు చర్యగా ఈ సమీక్షలు నిర్వహించడం ఎంత బాధ్యతారాహిత్యమో అధికారులు ఆలోచించాలని అన్నారు. అధికార పార్టీ ఆదేశాల మేరకు, ఏకపక్షంగా జరిగిన పోలింగ్ స్టేషన్ల మార్పిడి నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతి రేకి స్తున్నామన్నారు.

గత ముప్పై ఏళ్ల నుండి కొనసాగుతున్న పండరీపురంలోని బిఆర్ఐజి పాఠశాలలో సదరు రెండు పోలింగ్ కేంద్రాలను కొనసాగించాలన్నారు. ఓటర్ల జాబి తాలో తప్పులను, పోలింగ్ కేంద్రాల పరిశీలన తదితర అంశాలపై చర్చించారని, వాటిని అమలు పరచి మరో మారు అఖిలపక్ష సమావేశం నిర్వహించి మార్పులను తెలియ చేయాలని వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.

ఎస్.డబ్ల్యు.ఎఫ్. ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

జెండాను ఆవిష్కస్తున్న జి.వి.సుబ్బారావు తదితరులు

ఎస్.డబ్ల్యు.ఎఫ్. 45 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భం గా స్థానిక ఆర్.టి.సి.బస్ స్టాండ్ వద్ద శనివారం నాడు ఆవిర్భావ దినోత్సవాన్ని కార్మికులు స్వీట్లు పంచి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యదర్శి జి.వి.సుబ్బారావు జెండాను అవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్. డబ్ల్యుఎఫ్ యూనియన్ ని 1945వ సంవత్సరం సెప్టెం బర్ 16న స్థాపించారన్నారు. చిలకలూరిపేటలో ఈ యూనియన్‌ని సుమారు ముప్పై ఐదేళ్ల క్రితం స్థాపిం చినట్లు చెప్పారు. ఆనాటి నుంచి నేటి వరకు కార్మికుల సమస్యలు పరిష్కరిస్తూ దినదినాభివృద్ధి చెందడమే కాకుండా స్థానికంగా అనేక సమస్యలు పరి ష్కరించు కుంటు, పలు సమస్యలు ఎదుర్కొంటు ముందుకు పోతోందని చెప్పారు. కార్మికుల సమస్యలను పరిష్కరించ డంలో ఎస్.డబ్ల్యు.ఎఫ్. ఎప్పుడూ కార్మికుల పక్షాన ఉంటుందని చెప్పారు.

మరో ముఖ్యఅతిథి సిఐటియు గౌరవాధ్యక్షులు పేరుబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్.టి.సి.ని విలీనం చేసిన నాటి నుంచి ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం యొక్క నిబంధనలను అమలు చేయాలన్నారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్లను వెంటనే రద్దుచేయాలని ఈ సంద ర్భంగా డిమాండ్ చేశారు. ప్రస్తుతం కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను రాబోయే ఎన్నికల్లో ఉద్యోగులంతా ఏకమై తిప్పి కొట్టాలని కోరారు. జెండావిష్కారణ కు వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్య వాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎన్.సాంబశివరవి, వి.యోహాను,వి నరసింహారావు,చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మండల స్థాయి స్కూల్ ఫెడరేషన్ గేమ్స్

ప్రజాశక్తి-రొంపిచర్ల

రొంపిచర్లలో..

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మండల స్థాయి స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ ఉత్సహ భరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పోటీలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బియం సుభానీ, గ్రామ మాజీ సర్పంచ్ పడాల చక్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో రాణించాలని అన్నారు. మండల స్థాయిలో జరిగే ఈ పోటీల్లో బాగా ఆడాలని అన్నారు. అనంతరం విద్యార్థులు కబడ్డీ,ఖోఖో,బాల్ బాడ్మింటన్, వాలీబాల్, లాంగ్ జంప్, హై జంప్ వంటి క్రీడలను నిర్వహించారు. అనంతరం ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను మండల స్థాయి టీమ్ గా ఎంపిక చేశారు. ఈ పోటీలలో మండలంలో అన్ని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ తవనం రామిరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు వై. సైదయ్య, ఉపాధ్యాయులు శ్రీని వాసరెడ్డి, పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు సిహెచ్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -కారంపూడి

పట్టణంలోని బ్రహ్మ నాయుడు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు రెండు రోజు లుగా స్కూల్ గేమ్స్ ఫెడ రేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడలు నిర్వహిస్తున్నట్లు బ్రహ్మానాయుడు జిల్లా పరిషత్ హై స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు, క్రీడల కో - ఆర్డినేటర్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి బి. స్వర్ణ రాజు తెలిపారు. ఈ క్రీడలలో మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని 200 మంది క్రీడాకారులు పాలొ న్నట్లు తెలిపారు. వాలీబాల్, కో కో, కబడ్డీ, బాల్ బ్యాడ్మింట్, అథ్లెటిక్స్ ఇంకా పలు క్రీడలు నిర్వ హించామన్నారు. ఈ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి గెలుపొందిన క్రీడాకారులు నియోజకవర్గస్థాయి క్రీడలకు ఎంపిక అవుతారని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడు చినరత్తయ్య, శ్రీనివాసరావు, కాళేశ్వరరావు, రమేష్, సుధాకర్, ఫ్రాంక్లిన్, ప్రమీల, సువార్త ఇంకా పలువురు పీఈటీలు పాల్గొన్నారు.

మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేస్తున్న కమిషనర్

మట్టి ప్రతిమలతో పర్యావరణ హితం

ప్రజాశక్తి-తెనాలి

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంత రావు అన్నారు. పురపాలక సంఘ కార్యాలయంలో వినాయకచవితి పండుగను పురస్కరించుకుని డబుల్ హార్స్ అధినేత మునగాల మోహనశ్యామ్ ప్రసాద్ సహకారంతో కాలుష్య రహిత మట్టి ప్రతిమలను పట్టణ ప్రజలకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రంగులు, రసాయనాలతో తయారు చేసిన వినాయక ప్రతిమలు పర్యావరణ పరిరక్షణకు విఘాతం కలిగిస్తాయన్నారు. వాటి ద్వారా గాలి, నీరు కూడా కలుషితమై, వివిద రకాల ప్రమాదకరమైన రోగాలు అలముకునే ప్రమాదం ఉందన్నారు. ఈ నేపధ్యంలో పర్యావరణ పరిరక్షణకు మట్టి ప్రతిమలనే ఉపయోగించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఎం.అప్పలరాజు, శానిటరి ఇన్‌స్పెక్టర్ ఎ.రామచంద్రరావు, డబుల్ హార్స్ మేనేజర్ పిఎన్‌వి కృష్ణప్రపాద్ పాల్గొన్నారు.

రేపు మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

ప్రజాశక్తి-మంగళగిరి : రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీ ఉదయం 6 గంటల నుండి మంగళగిరి మిద్ది సెంటర్లో వినాయక చవితి సందర్భంగా వినాయక మట్టి విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లుగా రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి కార్యదర్శి జి శ్రీనివాసరావు, అధ్యక్షులు అందే రేవంత్ శనివారం రోటరీ కార్యాలయంలో తెలిపారు. మట్టి వినాయక విగ్రహం వినియోగించుకొని పర్యావరణాన్ని ప్రజలు కాపాడాలని కోరారు. సమావేశంలో రోటరీ క్లబ్ ఆప్ మంగళగిరి సభ్యులు ఏ అనిల్ చక్రవర్తి, కే సుందరయ్య, ఏ మురళీమోహన్, కే వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

ఐక్య ఉద్యమాలతోనే సమస్యల పరిష్కారం

- ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆవిర్భావ కార్యక్రమంలో వక్తలు

ప్రజాశక్తి-గుంటూరు

విలీనం అనంతరం ఆర్టీసిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి యం.హరిప్రసాద్ అన్నారు. ఫెడరేషన్ 45వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక ఎన్‌టిఆర్ బస్టాండ్ వద్ద ఫెడరేషన్ జెండా ఆవిష్కరణలో ఆయన మాట్లాడారు. సంస్థ బలపేతానికి కొత్త నియామకాలు, కొత్త బస్సుల కొనుగోలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం, యాజమాన్యం తీవ్ర అలసత్వంతో వ్యవహరించటం శోచనీయమని అన్నారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు వెంటనే విడుదల చేయాలని, పాత వైద్య విధానం, పాత పింఛను అమలు చేయాలని, అప్పీల్స్, కారుణ్య నియామకాలు పరిష్కరించాలని కోరారు. సర్వీసు కండిషన్లు సమగ్రంగా రూపొందించాలన్నారు. విచ్చలవిడి పనిష్మెంట్లు ఆపాలని కోరారు. ఈ సందర్భంగా సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షులు పర్సా సత్యనారాయణ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిఐటియు నగర కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ పాలకులు అనుసర్తిస్తున్న కార్మిక వ్యతిరేక, ప్రభుత్వ రంగ ప్రైవేటీకరణ విధానాలను నిలువరించేందుకు కార్మికులు ఐక్యం కావాలన్నారు. ఫెడరేషన్ పతాకాన్ని సీనియర్ సభ్యుడు జి.బుల్లెయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జి.రామకృష్ణ, నాయకులు యం.వి.ఎస్.రామకృష్ణ, వి.మధు, వెంకటరెడ్డి, జయశ్రీ, డి.వి.రామయ్య, ఆర్.ఎస్.రావు, నాగుల్ మీరా పాల్గొన్నారు.

గుంటూరులో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న నాయకులు

మంగళగిరిలో

మంగళగిరి : ఎస్ డబ్ల్యూ ఎఫ్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మంగళగిరి కొత్త బస్టాండ్ సెంటర్లో ఎస్ డబ్ల్యూ ఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు జెవి రాఘవులు మాట్లాడుతూ ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆర్ టి సి కార్మికుల తరపున అనేక పోరాటాలు చేసిందని అన్నారు. కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూ ఎఫ్ డిపో కార్యదర్శి కే పాములు, అధ్యక్షులు షేక్ బాషా, నాయకులు పిఎస్ రావు, ఏ రత్నాలు, ఎం బి ఎల్ దేవి, పి మత్తయ్య, ఎస్ గోపాల్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ, సిఐటియు నాయకులు టి శ్రీనివాసరావు, షేక్ జానీ భాష, వి పూర్ణయ్య పాల్గొన్నారు.

కిట్స్‌లో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-గుంటూరు: కిట్స్ ఇంజినీరింగ్ కాలేజిలో ఇంజినీర్స్ డే సందర్భంగా ఎన్‌ఎస్‌ఎస్ విభాగం, రెయిన్‌బో బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో శనివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. 150 మంది విద్యార్థులు రక్తదానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.హరిబాబు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు మాట్లాడుతూ కళాశాల స్థాపించిన నాటి నుండి 7వేల మందికిపై విద్యార్థులు రక్తదానం చేశారన్నారు. రక్తదానం చేయటానికి యువత ఎప్పుడూ ముందుండాలని అన్నారు.

రక్తదానం చేసిన వారికి పండ్లు అందచేస్తున్న ప్రిన్సిపల్ తదితరులు

కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

నిర్మాణ కార్మికుల క్లైమ్స్ వెంటనే పరిష్కరించాలి : సిఐటియు

ప్రజాశక్తి-గుంటూరు

భవన నిర్మాణ కార్మికులకు పెండింగ్ క్లైమ్స్ వెంటనే విడుదల చేయాలని సిఐటియు గుంటూరు నగర తూర్పు కమిటీ ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శనివారం సుద్దపల్లిడొంకలోని యూనియన్ జోన్ కమిటీ బోర్డు ఏర్పాటు సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ సంక్షేమ బోర్డులో నిధులున్నా ప్రభుత్వ విధానాల వల్ల భవన నిర్మాణ కార్మికులకు ఉపయోగపడట్లేదన్నారు. ప్రభుత్వాలు బోర్డు నిధులను ఇతర అవసరాలకు దారి మళ్లిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక భవన నిర్మాణ కార్మికులు అత్యంత దయనీయ పరిస్థితులు అనుభవిస్తున్నారన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇసుక పాలసీ పేరుతో ఏడాదిపాటు ఇసుక సరఫరా నిలిపివేయటంతో కార్మికులు ఉపాధి కోల్పోయారని, ఆతర్వాత వరదలు, కోవిడ్‌తో కష్టాలు కొనసాగాయన్నారు. ఇలాంటి సమయంలో సంక్షేమ బోర్డు నిధుల్ని కార్మికుల కోసం ఖర్చు కోసం ఖర్చు చేయకుండా దారి మళ్లించటం అన్యాయమన్నారు. ప్రతి కార్మికుడికి రూ.10వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు టి.శ్రీనివాసరావు కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ సంక్షేమ బోర్డు రక్షణకు, ఇతర సమస్యల పరిష్కారానికి కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు ఎస్.కార్తీక్ మాట్లాడారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా మైలా ముత్యాలరావు, ఎస్.కె.రియాజ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో టి.మల్లేశ్వరరావు, సిహెచ్.వెంకటేశ్వరరావు, టి.చంద్రశేఖర్, మురళీకృష్ణ, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీనివాసరావు

దర్గా వెనుక వైపు రోడ్డులో ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి-గుంటూరు

రోడ్లపై ఆక్రమణలు తొలగించి మాస్టర్‌ప్లాన్ ప్రకారం రోడ్ల నిర్మాణం చేపట్టాలని నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం 23వ డివిజన్‌లోని దర్గా వెనుకవైపు గల రోడ్డులో జిఎంసి అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పర్యటించి, ఆక్రమణల తొలగింపును పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ దర్గా వెనుక వైపు గలరోడ్డులో బి.టి రోడ్డు, డ్రైన్లు నిర్మించటానికి ఇప్పటికే టెండర్ ప్రక్రియ పూర్తి అయ్యిందన్నారు. కావున ఆక్రమణలు తొలగించి, రోడ్డు, డ్రైన్ నిర్మాణాలు చేపట్టాలన్నారు. సదరు ప్రాంతంలో మరలా ఆక్రమణలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. పర్యటనలో కార్పొరేటర్లు సాదు ఉమామహేశ్వరి రాజేష్, గేదెల నాగరంగమణి రమేష్, జిఎంసి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపును పరిశీలిస్తున్న మేయర్

పెన్షన్ పత్రాలు అందజేత..

స్థానిక 20వ డివిజన్‌లో అర్హులైన లబ్దిదారులకు నూతనంగా ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్లు, ఓటిఎస్ పత్రాలను నగర మేయర్ మనోహర్‌నాయుడు శనివారం సంపత్ నగర్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో పారదర్శకమైన పాలన అందిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ అత్యంత పారదర్శంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నారని అన్నారు. నగరంలో 70వేల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చినట్లు తెలిపారు. 20వ డివిజన్‌లో కొబ్బరితోట ప్రాంత ప్రజల త్రాగునీటి కష్టాలు తీర్చటానికి వాటర్ ట్యాంక్‌ను, కరెంటు సమస్య తీర్చటానికి ప్రత్యేకంగా సబ్‌స్టేషన్‌ను త్వరలో నిర్మించబోతున్నామన్నారు. కార్యక్రమంలో వైసిపి డివిజన్ ప్రెసిడెంట్లు కంతేటి శ్యాం శేఖర్, ఖాజా మొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ పత్రాలు అందచేస్తున్న మేయర్

పంటల బీమాను ప్రభుత్వమే అమలు చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

పంటల బీమాపై ప్రభుత్వం విడుదల చేసిన జిఒ 660ని రద్దు చేయాలని, పంటల బీమాలో ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీల ప్రవేశం నిలిపివేసి, రాష్ట్ర ప్రభుత్వమే పంటల బీమా అమలు చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2023-24 ఖరీఫ్ సీజన్‌లో పంటల బీమా అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ఇన్సూరెన్స్ కంపెనీలతో బిడ్డింగ్ నిర్వహించి, విధి విధానాలతో జిఒ ఇచ్చిందన్నారు. అయితే ఈజీఒలో పేర్కొన్న పంటల బీమా విధానం రైతులకు నష్టం చేసిదిగా ఉందన్నారు. ఇన్సూరెన్స్ కంపెనీల ప్రయోజనాలకు ఉపయోగపడేదిగా ఉందన్నారు. 2020 నుండి 2023 వరకూ మూడు సంవత్సరాల పంటల బీమా అమలు అనుభవం పరిశీలిస్తే రాష్ట్ర ప్రభుత్వం నేరుగా పంటల బీమా అమలు చేసిన 2020-21లో రూ.1700 కోట్లు, 2021-22లో రూ.2900 కోట్లు రైతులకు పంటల బీమా రూపంలో ప్రయోజనం కల్పించిందన్నారు. కానీ 2022-23లో ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా అమలు జరిగిన పంటల బీమా పథకం వల్ల రైతులకు కేవలం రూ.1100 కోట్లు మాత్రమే బీమా పరిహారం వచ్చిందన్నారు. ఈ అనుభవం దృష్ట్యా పంటల బీమాలో ఇన్సూరెన్స్ కంపెనీల ప్రమేయం లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే అమలు చేయాలని కోరారు.

ఐ.జి పాల్ రాజు పర్యవేక్షణలో ఎస్ఐ దేహధారుడ్య పరీక్షలు

ప్రజాశక్తి గుంటూరు సిటీ

పోలీసు నియామక పక్రియలో భాగంగా గుంటూరు రేంజ్ పరిధి లో ఎస్ఐ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు గుంటూరు పెరేడ్ గ్రౌండ్స్ మైదానంలో 17 రోజు దేహదారుడ్య పరీక్షలు నిర్వహించారు. గుంటూరు రేంజ్ ఐ.జి పాల్ రాజు, పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ లు సుప్రజా , నచికెట్ షిల్కీ, పర్యవేక్షించారు. 667 మంది అభ్యర్థులకు పరీక్షలు నిర్వహించగా 389 మంది అభ్యర్థులు అర్హత సాధించినట్లు ఐ.జి తెలిపారు. వీరికి సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత బయోమెట్రిక్, ఎత్తు, ఛాతి వంటి ఫిజికల్ మెజర్మెంట్ టెస్టుల అనంతరం ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్టులతో పాటు 1600,100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డీఎస్పీ లు శ్రీనివాసరావు, చంద్రశేఖర్ రావు , ఆర్ఐలు రాజారావు, రమేష్ కష్ణన్, థామస్ రెడ్డి, రాఘవయ్యా, సి.ఐ లు, ఎస్సైలు, ఐజి కార్యాలపు సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణంలో 'ఆహా క్యాంటీన్' ప్రారంభం

ప్రజాశక్తి-తెనాలి

ఆహా క్యాంటీన్ ప్రారంభిస్తున్న కమిషనర్

పేదలకు రుచికరమైన, నాణ్యమైన అహారాన్ని తక్కువ ధరకు అందించాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి సంకల్పంతో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆద్వర్యంలో 'ఆహా క్యాంటీన్' ను ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావు చెప్పారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయం ఎదురుగానున్న మహాత్మాగాంధీ మున్సిపల్ మార్కెట్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఆహా క్యాంటీన్‌ను ఆయన శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మెప్మా పరిధిలో పొదుపు సంఘాల మహిళలు ప్రతిరోజు పులిహోర, చపాతి, పాలతాలికలు వంటి రుచికరమైన ఇంటి తరహా వంటకాలను సిద్ధం చేసి తక్కువ ధరకు అందిస్తార న్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిటి మిషన్ మేనేజర్లు వి.మాధవరావు, సిహెచ్ అరుణకుమారి, శానిటరి ఆన్‌స్పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు, మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

నాయకత్వ లక్షణాలపై అవగాహన

ప్రజాశక్తి - అమరావతి

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలని సిస్టర్ విన్నారసి అన్నారు .కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం నాయకత్వ లక్షణాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రేస్ సంస్థ డైరెక్టర్ జి నళిని మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అన్ని రంగాల్లో అభివద్ధి చెందాలని కోరారు నేడు పురుషులతో పాటు సమానంగా అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని మహిళలు ఆర్మీ జవాన్లుగా యుద్ధానికి సిద్ధంగా ఉన్నారని ఆమె అన్నారు కులమత విభేదాలు, స్వార్థం ఈర్ష్య లేకుండా అందర్నీ కలుపుకుపోయే మనసుండాలని ఇది నాయకులకు నిదర్శనమని ఆమె అన్నారు. కార్యక్రమంలో సంస్థ కోఆర్డినేటర్ లక్ష్మణ్, పుల్లయ్య, మరియమ్మ, బాబు పవన్ దిలీప్ కుమార్, సిస్టర్ మార్టిన పాల్గొన్నారు.

ఘనంగా న్యాయ దినోత్సవం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ప్రపంచ లా దినోత్సవం సందర్భంగా జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డవ లప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యం లో శనివారం సీనియర్ న్యాయవాది మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తోట రాజేంద్ర ప్రసాద్ ను సత్కరించారు. ఈ సందర్భంగా భారత ప్రభుత్వ నోటరీ , మాజీ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ దాసరి చిట్టిబాబు మాటాడుతూ న్యాయవాదిగా, ఎఎంసి చైర్మన్ గా రాజేంద్ర ప్రసాద్ చేసిన సేవలను గుర్తించి అభినందించినట్టు తెలిపారు. న్యాయవాదులందరికి శుభాకాంక్షలు తెలిపారు. గార్డ్స్ అధ్యక్షురాలు దాసరి ధనలక్ష్మి, ఉపా ధ్యక్షులు గేరా యాకోబు, కార్యదర్శి పోనుగుబాటి బుల్లిబాబు, సభ్యులు జెర్రిపోతుల బుల్లిబాబు, కుల్లి రాజేష్ కుమార్, షేక్ బాజీ ఉన్నారు.

మాచర్లలో న్యాయవాదులకు సన్మానం

ప్రజాశక్తి-మాచర్ల

ప్రజాస్వామ్యంలో న్యాయవ్యవస్థది ప్రధాన పాత్ర... సీనియర్ న్యాయవాది నాగిరెడ్డి. ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో న్యాయవ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని సీనియర్ న్యాయవాది సిహెచ్ నాగిరెడ్డి అన్నారు అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా లైన్స్ క్లబ్ పల్నాడు శాఖ ఆధ్వ ర్యంలో చక్రధర్ డిగ్రీ కళాశాలలో న్యాయ దినోత్సవ వేడుకలు జరిగాయి ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయ వాది నాగిరెడ్డిని ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో న్యాయవాది పలనాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చాలా డైరెక్టర్ మహేశ్వర్ రెడ్డి లైన్స్ క్లబ్ అధ్యక్షులు విడేలాశ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

ఓజోన్ పొరను కాపాడుకుందాం

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

సమస్త జీవకోటికి ఓజోన్ పొర రక్షణ కవచం లాంటిదని ఓజోన్ పొర విచ్ఛిన్నం కాకుండా వుండటానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పల్నాడు జిల్లా అటవీ శాఖ అధికారి రామచంద్రరావు అన్నారు. సత్తెనపల్లి మండలం రామకృష్ణాపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాలలో హెల్ప్ ఫౌండేషన్ఆధ్వర్యంలో ఓజోన్ పరిరక్షణ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు . ముఖ్యఅతిథిగా హాజరైన రామచంద్రరావు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి గురుకులం ప్రిన్సిపల్ జాన్సన్లి అధ్యక్షత వహించారు. రామచంద్రరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చిన్ననాటి నుంచే ఓజోన్ పరిరక్షణ ప్రాధాన్యం గురించి అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ఈ భూమిపై జీవరాశి ఉండటానికి ఓజోనే కారణమని ప్రతి ఒక్కరూ మొక్కలు, చెట్లు పెంచడంలో బాధ్యతగా ఉండాలని విద్యార్థులకు వివరించారు. నందిగామ గ్రామ సర్పంచ్ బలిజేపల్లి రమాదేవి మాట్లాడుతూ ఓజోన్ పోర విచ్ఛిన్నం వల్ల ప్రకతి పై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు మాట్లాడుతూ వారసులకు ఆస్తులు ఇవ్వకపోయినా ఎలాగోలా బతికేస్తారు ,కానీ ఆక్సిజన్ లేకపోతే బతకలేరని, అందుకే మొక్కలను నాటుదాం ఆక్సిజన్ ఆస్తిగా ఇద్దాం అంటూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.

నకరికల్లు పాఠశాలలో..

మాచర్లలో విద్యార్థులు నిర్వహిస్తున్న ర్యాలీ

ప్రజాశక్తి-మాచర్ల

'ఓజోన్ పొరను కాపాడుకుందాం..మానవాళిని రక్షించుకుందాం' అంటూ జిల్లా పరిషత్ బాలికల పాఠశాల విద్యార్థినీలు శనివారం ర్యాలీ నిర్వహించారు. గొడుగులతో జరిపినర్యాలీ అందర్నీ ఆకర్షించింది. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక నాయకులు ఆయేషా సుల్తానా, కేలం ఆదినారాయణలు మాట్లాడుతూ ఓజోన్ పొర భూ వాతావరణాన్ని కాపాడేందుకు అడ్డుగా ఉన్న పొర అని దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు పర్యావరణం దెబ్బ తినడం వల్ల కాలుష్యం పెరిగి ఓజోన్ పొరకు బొక్కలు పడుతున్నాయని అన్నారు. మానవాళి అంతమైపోయే ప్రమాదం ఉందన్నారు భూతాపం విపరీతంగా పెరిగిపోయి ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తాయన్నారు. కార్యక్రమంలో బాలికల పాఠశాల హెచ్ఎం ఎస్ కే షకీనా , బాయ్స్ హై స్కూల్ హెచ్ఎం రామారావు పాల్గొన్నారు. కృష్ణవేణి జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకట్రామయ్య పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో మొక్కలు నాటుతున్న జిల్లా అటవీ శాఖాధికారి

ప్రజాశక్తి-నకరికల్లు

చేజర్ల ఎస్ వి ఎస్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఓజోన్ దినోత్సవం నిర్వహించారు. ముందుగా గ్రామంలో విద్యార్థులచే పర్యావరణ పరిరక్షణ ర్యాలీ, లఘు నాటికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు జి.భారతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విరివిరిగా మొక్కలను పెంచడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు ,షేక్ మల్లికా, ఎస్ లలిత, షేక్ మస్తాన్ వలి, వెంకట్రావు, బత్తులసుందర్రావు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ ఘాట్ రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-అమరావతి

వైకుంఠపురంను పర్యాటక ప్రాంతంగా మార్చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. వైకుంఠపురంలో వెలసిన అలి వేలుమంగ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్లే ఘాట్ రోడ్ నిర్మాణానికి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ఆలయ అభివృద్ధికి టిటిడి నుంచి రూ.25 లక్షలు మంజూరయ్యాయని, ఎంపీ నిధుల నుంచి మరో రూ.10 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. వాటితో పాటు దాతల సహకారంతో ఘాట్ రోడ్ నిర్మాణం త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఉమాదేవి, తహ శీల్దార్ విజయశ్రీ, సిఐ ఏవి బ్రహ్మం, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు.

'మన కోసం శంకరన్న' ప్రారంభం

ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం చూపొద్దని.. సత్వర పరిష్కారాలు చూపాలని నంబూరు శంకరరావు అన్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తి కావడంతో, సమస్యలపై ఎమ్మెల్యే సారించారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో 'మన కోసం శంకరన్న' కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు. ప్రజాసమస్యలను నేరుగా తెలుసుకోవడం, ఇప్పటికే అధికారుల దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కారమయ్యాయా లేదా అన్నది తెలుసుకోవడానికి ప్రతి గ్రామంలో మన కోసం శంకరన్న పేరుతో గ్రామ సభలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మొదట అమరావతి మండలం వైకుంఠపురంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఎస్సీ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజల నుంచి నేరుగా సమస్యలు తెలుసుకున్నారు.అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి ఆ సమస్యలను పరిష్కరించారు. ప్రధానంగా విద్యుత్ సమస్యలు, డ్రైనేజి సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి ప్రజలు తెచ్చారు. వాటిని వెంటనే పరిష్కరించాలని.. మండల స్థాయి అధికారులు ప్రతి నెలా గ్రామాలకు వెళ్లి పారిశుధ్యం, ఇతర సమస్యలను తెలుసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే పుట్టినరోజును పురస్కరించుకొని అభిమానులు తీసుకొచ్చిన కేక్ను కట్ చేశారు.

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శంకరరావు

ఆపరేషన్ చేయించుకున్న చిన్నారులతో వైద్య బృందం

మూగ, చెవిటి,అంగవైకల్యం ఉన్న పిల్లలకు విజయవంతంగా శస్త్ర చికిత్సలు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

పుట్టుకతో చెవుడు మూగ అంగవైకల్యం వంటి సమస్యలతో బాధపడుతున్న చిన్నారులకు ఆరోగ్యశ్రీ ద్వారా శస్త్ర చికిత్సలు నిర్వహించి పునర్జన్మ ఇచ్చామని అంజిరెడ్డి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ లోకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ లోకి రెడ్డి మాట్లాడుతూ పుట్టుకతో మూగ, చెవిటి పిల్లలకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ లు విజయవంతంగా నిర్వహించామన్నారు.ప్రముఖ వైద్యులు చెవి,గొంతు,ముక్కు విభాగం హెడ్, కాక్లియర్ ఇంప్లాంట్ సర్జన్ డాక్టర్ రాజేష్ వేపూరి మాట్లాడుతూ డాక్టర్ అంజిరెడ్డి హాస్పిటల్ లో అతి తక్కువ కాలంలో పుట్టుకతో మూగ, చెవిటి గల 20 మంది పిల్లలకు రూ 1కోటి అయ్యే వైద్యాన్ని లాభాపేక్ష లేకుండా మానవతా దృక్పథంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ నిర్వహించామన్నారు.

పబ్లిక్ హెల్త్ యూనిట్ బ్లాక్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయండి

ప్రజాశక్తి-కారంపూడి

వెనుకబడిన పల్నాటి ప్రాంతంలోని కారంపూడి మండలానికి మూడు నెలల క్రితం కేంద్ర ప్రభుత్వం పబ్లిక్ హెల్త్ యూనిట్ బ్లాక్ ను మంజూరు చేసినట్లు కారంపూడి మండల వైద్యాధికారి డాక్టర్ బత్తుల. దుర్గారావు తెలిపారు. ప్రభుత్వం దీని నిర్మాణ పనుల బాధ్యతను రోడ్లు, భవనముల శాఖ కు అప్పగించినట్లు ఆయన తెలిపారు. ఈ బ్లాక్ నిర్మాణానికి స్థలం కోసం రెవిన్యూ శాఖను సం ప్రదించగా మండల తహశీల్దార్, పాత మండల తహసిల్దార్ ఆఫీస్ ఎదురుగా గల 0 - 13 సెం : ఎన్ ఎస్పి ఖాళీ స్థలాన్ని మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. బ్లాక్ నిర్మాణం కొరకు రోడ్లు, భవనముల శాఖ వారు నిర్మాణ టెండర్ల ప్రక్రియ కూడా పూర్తి చేసినట్టు ఆయన తెలిపారు. ఈ స్థలంలో ఉన్న కరెంటు స్తంభాలను తొలగించుటకు విద్యుత్ శాఖ సమాయత్తం కాగా ఎన్ ఎస్ పి ఏ.ఈ. నరేంద్ర ఈ స్థలంలోనే విద్యుత్ స్తంభాలను తొలగించటకు వీలులేదని, ఈ స్థలం ప్రస్తుతం కూడా మా పరిధిలోనే ఉందని, మేము హెల్త్ డిపార్ట్మెంట్ వారికి ఇవ్వలేదని అభ్యంతరం తెలిపారు. మా పై అధికారులైన ఎస్ ఈ, ఈ ఈ ల అనుమతి లేనం దున ఈ స్థలం వారి ఆధీనంలోనే ఉందని ఎన్ఎస్పి ఏఈ నరేంద్ర అభ్యంతర తెలిపినట్లు తెలియవచ్చింది.ఈ విషయమై తహశీల్దార్ శ్రీనివాస్ యాదవ్ ను వివరణ కోరగా పబ్లిక్ హెల్త్ యూనిట్ బ్లాక్ నిర్మాణం కొరకు స్థలం కావాలని హెల్త్ డిపార్ట్మెంట్ వారు మమ్ములను ఆశ్రయించగా పాత మండల తహశీల్దార్ కార్యాలయ ఎదురుగా గల 0-13 సెంట్లు ఎన్ఎస్పి ఖాళీ స్థలాన్ని హెల్త్ డిపార్ట్మెంట్ వారికి మంజూరు చేశామని, కానీ! ఎన్ఎస్పి డిపార్ట్మెంట్ వారు సదర స్థలం ఇచ్చుటకు సుముఖగా లేక అభ్యంతరం తెలిపారని, ఈ విషయమై జిల్లా ఉన్నతాధికారులు కూడా తెలియజేశామని ఆయన తెలిపారు. గతంలో సదర స్థలాన్ని కలెక్టర్ కూడా పరిశీలించారని తెలిపారు. నిర్మాణ పనులు బాధ్యత చేపట్టిన రోడ్లు మరియు భవనముల శాఖ వారు కూడా మమ్ములను తరచూ సంప్రదిస్తున్నారని, ఈ విషయమై మరల జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని ఆయన తెలిపారు. మండల, చుట్టుపక్కల ప్రజలకు ఈ హెల్త్ సెంటర్ ఎంతగానో ఉపయోగపడుతుందని మండల వైద్యాధికారి డాక్టర్ బత్తుల.దుర్గారావు తెలిపారు. నిర్మాణ పనులు చేపట్టేందుకు జిల్లా ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

25న ధర్నాను జయప్రదం చేయండి

• రైతు సంఘం పిలుపు • వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోండి

ప్రజాశక్తి-తాడేపల్లి

వర్షాభావం వల్ల పంటలు వేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజధాని రైతు సంఘం డివిజన్ కమిటీ సమావేశం ఉండవల్లి సెంటర్‌లోని సంఘం కార్యాలయంలో జరిగింది. సమావేశానికి రైతు సంఘం రాజధాని డివిజన్ కమిటీ అధ్యక్షులు కె.జగదీశ్వర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శివశంకరరావు మాట్లాడుతూ అతివృష్టి, అనావృష్టిఈ సంవత్సరం రైతులను వేధిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సాగర్ కాలువ కింద వరి సాగు చేయొద్దని జలవనరుల శాఖ మంత్రి చెప్పడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయ పంటలు అందుకు సంబంధించిన విధివిధానాలు రైతులకు అవగాహన కల్పించే విధంగా అధికారులను గ్రామాల్లోకి పంపాలని కోరారు. జిల్లాలో ఆరు మండలాలు కరువు కోరల్లో ఉన్నాయని చెప్పారు. ఖరీఫ్‌లో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పించాలని కోరారు. ప్రకృతి సహకరించకపోవడంతో ఇప్పటికే రైతులు పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కొండవీటి వాగులో తూటుకాడ తొలగించాలని, ఉండవల్లి ఎత్తిపోతల పథకాన్ని మరమ్మతు చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల సాధన కోసం ఈ నెల 25న తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు చేయాలని, అక్టోబర్ 3న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా బ్లాక్‌డే నిర్వహించాలని, రాజధాని రైతులకు తక్షణమే కౌలు చెల్లించాలని సమావేశంలో తీర్మానించారు. సమా వేశంలో రాజధాని రైతు సంఘం కార్యదర్శి వై.శ్రీనివాసరావు, నాయకులు ఎస్‌కె పీరూసాహెబ్, గణేష్, నాగేశ్వర రావు, పి.వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దుగ్గిరాల

25వ తేదీన తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకర్ కోరారు. మండల కేంద్రం దుగ్గిరాలలోని ప్రజా సంఘాల కార్యాలయంలో శనివారం ఎన్ యోగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సంవత్సరం అతివృష్టి, అనావృష్టి రైతులకు పెనుభారంగా మారిందని వెదపెట్టిన వరి విత్తనాలు వర్షం వలన

మాట్లాడుతున్న శివశంకరరావు

నష్టపోయి రెండుసార్లు వెద పెట్టడం వలన రైతుకు అదనంగా రూ.6000 ఖర్చు అయినట్లు తెలిపారు. ఇన్‌పుట్ సబ్సిడీ ఎకరాకు రూ.10వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు పండించిన పంట ధాన్యం, పసుపు అమ్ముకున్న తర్వాత ధరలు పెరిగాయని, రైతులకు రుణమాఫీ చేయాలని కోరారు. హై లెవెల్ ఛానల్ పనులు పూర్తి కాలేదని రూ.కోటి కేటాయించినట్లయితే పూర్తవుతాయి కానీ ప్రభుత్వం కోటి రూపాయలు కూడా కేటాయించే పరిస్థితి లేదని విమర్శించారు. ఈ నెల 22, 23 తేదీల్లో తెనాలిలో జరిగే రైతు సంఘం జిల్లా క్లాసులు కూడా జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎం.నాగమల్లేశ్వరరావు, బి.అమ్మిరెడ్డి, జి.యోహాను, వి.బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

పెదనందిపాడు లో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

మట్టి విగ్రహాలు ఉపయోగించండి

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్

వినాయక చవితి అనంతరం విగ్రహాలను చెరువుల్లోనూ,బావుల్లోను నిమజ్జనం చేయడం వల్ల నీరు కలుషితమై ప్రజల ఆరోగ్యానికి దెబ్బతింటాయి కనుక మట్టి విగ్రహాలను పూజించాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరుతూ లైన్స్ మాంటిస్సోరి పాఠశాల విద్యార్థులు శనివారం ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వీధులలో మట్టి విగ్రహాలను ఊరేగించారు. తొలుత ఈ కార్యక్రమాన్ని పాఠశాల గౌరవాధ్యక్షులు దాసరి శేషగిరిరావు సెక్రెటరీ కరెస్పాండెంట్ ముద్దన నగరాజకుమారి ప్రారంభించారు. ర్యాలీలో విద్యార్థులతో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్ జోష్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపికైన ఎన్‌సిసి క్యాడెట్లతో లెఫ్టినెంట్ ఎ.పావని, చంద్రశేఖర్

తెనాలి రీజియన్‌లో ఎన్‌సిసి క్యాడెట్ల ఎంపికలు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో ఎన్ సిసి 10 వ ఆంధ్రా బెటాలియన్ తెనాలి రీజియన్ లో ఎంపికలు జరిగాయి. కె ఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో బి టెక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్డులకు పలు రకాల పరీక్షలు నిర్వహించి ఎంపిక చేశారు. ఎన్ సిసి 10వ బెటాలియన్ లెఫ్టినెంట్ ఆచార్యురాలు ఎ.పావని అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈ సందర్భంగా లెఫ్టినెంట్ ఆచార్యురాలు ఎ.పావని మాట్లాడుతూ సుమారు నాలుగువందల అరవై మంది విద్యార్థులు ఎన్ సిసి ఎంపిక కోసం హాజరవగా వీరిలో నుండి కేవలం 80 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్డులకు సుమారు మూడు సంవత్సరాల పాటు ప్రత్యేక సైనిక శిక్షణ ఇచ్చి వారికి బి, సి సర్టిఫికేట్లను అందజేస్తారన్నారు. ఈ సర్టిఫికెట్లు కలిగిన విద్యార్డులకు ఉన్నత విద్య ప్రవేశంలో, సైనిక, పోలీస్ ఉద్యోగాలలో ప్రత్యేక రిజర్వేషన్ ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో వర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారదివర్మ, ప్రో వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ సీఎం లక్ష్యం'

ప్రజాశక్తి-మంగళగిరి

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యం అని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం మంగళగిరి కార్పొరేషన్ కార్యాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పై అవగాహన కార్యక్రమంలో జరిగింది. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా విద్య వైద్యాన్ని కార్పొరేట్ స్థాయిలో పేద ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో అనేక మార్పులు తీసుకొచ్చారని

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

అన్నారు. వైద్య రంగంలో ఖాళీ పోస్టులను భర్తీ చేశారన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, కమిషనర్ యు శారదా దేవి పాల్గొన్నారు.

స్థూలకాయం, చక్కెర వ్యాధిపై అవగాహన

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

విద్యార్థులకు స్థూలకాయం, చక్కెర వ్యాధిపైన కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలోని మహిళా అభివృద్ధి సెల్ ఆధ్వర్యంలో ఒక రోజు అవగాహనా సదస్సును శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా అభివృద్ధి సెల్ కన్వీనర్ డాక్టర్ కె.రూత్ రమ్య మాట్లాడుతూ ఆధునిక కాలంలో వచ్చిన ఆహారపు అలవాట్ల వలన స్థూల కాయంతో పాటు ఎక్కువ సంఖ్యలో చక్కెర వ్యాదితో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యార్థి దశ నుండే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవరచుకోవాలన్నారు. పలువురు ఆహార నిపుణులు ఈ సదస్సులో విద్యార్డులకు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన మహిళా అభివృద్ధి సెల్ కమిటీ సభ్యులను వర్శిటీ ఛైర్మన్ కోనేరు సత్యనారాయణ, కార్యదర్శి కోనేరు శివకాంచనలత, వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారదివర్మ, ప్రో వైస్

ఆహార నిపుణురాలికి జ్ఞాపిక అందజేస్తున్న మహిళా అభివృద్ధి సెల్ కన్వీనర్ డాక్టర్ కె.రూత్ రమ్య

చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్. ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విధ్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ చప్పిడి హనుమంతరావులు అభినందించారు. కార్యక్రమంలో అసోసియేట్ డీన్, మహిళా అభివ సెల్ కన్వీనర్ డాక్టర్ కె.రూత్ రమ్య, మహిళా అభివద్ధి సెల్ కో కన్వీనర్లు డాక్టర్ కె.సోని, ఎన్.శ్రీలక్ష్మి, మహిళా అభివద్ధి సెల్ కో ఆర్డినేటర్ కోనేరు శిరీష తదితరులు పాల్గొన్నారు.

శేషాచలంను అభినందిస్తున్న ఆర్యవైశ్య ప్రముఖులు

వైసిపి టౌన్ ప్రెసిడెంట్‌గా శేషాచలం నియామకంపై హర్షం

ప్రజాశక్తి-తెనాలి

వైసిపి పట్టణ అధ్యక్షులుగా ఆర్యవైశ్య ప్రముఖులు మద్దాలి శేషాచలం నియామకంపై ఆర్యవైశ్య ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక బోస్‌రోడ్డులోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి సత్రం ప్రాంగణంలో శనివారం ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ తొలుత ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. శేషాచలం మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు ఎ.పూర్ణచంద్రరావు, మార్కెట్ యార్డు డైరెక్టర్ అచ్యుత సాంబశివరావు, సిహెచ్ సాయి, కె.భాస్కర్, కె.మోహనగుప్తా, సతీష్, భాస్కరుని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వైసిపి పట్టణ అధ్యక్షునిగా ఆకురాతి రాజేష్

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి వైఎస్‌ఆర్సిపీ పట్టణ అధ్యక్షునిగా పట్టణంలోని చేనేత వర్గానికి చెందిన ఆకురాతి రాజేష్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యాలయం పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలోని పట్టణ, రూరల్ పార్టీ అధ్యక్షుల నియామకాల్లో భాగంగా మంగళగిరి పట్టణానికి రాజేష్ ను నియమించినట్లు ప్రకటించారు. ప్రస్తుతం ఆకురాతి రాజేష్ గత ఏడు సంవత్సరాల నుంచి పట్టణ వైఎస్‌ఆర్సిపీ యువజన విభాగం అధ్యక్షులుగా కొనసాగుతున్నారు.

'పంట నమోదు చేయించుకోండి'

ప్రజాశక్తి-దుగ్గిరాల

రైతులు పంట నమోదు చేయించు కోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ వెంకటేశ్వర్లు కోరారు. మండలంలోని ఈమనిలో శనివారం పంట నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ నెల 30 లోపు నమోదు కార్యక్రమం పూర్తవుతుందని అందువలన ఆధార్,సాగు వివరాలతో పంట నమోదు చేయించుకొని ఈ కె వై సి చేయించుకోవాలని కోరారు .అనంతరం క్షేత్రస్థాయిలో పంట పొలాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏ డి ఏ ఎం ఉషారాణి ఏవో పి.శిరీష, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. **కాకుమాను:** మండల పరిధిలోని వల్లూరు, చిన లింగాయపాలెం, కె బి పాలెం గ్రామాలను మండల వ్యవసాయ అధికారి కె.కిరణ్మయి సందర్శించారు. ఆ గ్రామాల లోని వరి పంట పొలాలను పరిశీలించి అక్కడక్కడ పొలాలలో ఆకు చాటు పురుగు ఉదతిని గమనించారు. దీని నివారణకు కోరోఫైరిఫాస్ లీటరు నీటికి రెండుఎంఎల్ ద్రావణం ని కలిపి పంట పొలాలలో పిచికారి చేసి నివారించుకోవచ్చని సూచించారు.

పలు పాఠశాలల్లో ఓజోన్ డే

ప్రజాశక్తి-తెనాలి

ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక చినరావూరు ఏజికె మున్సిపల్ పాఠశాల్లో పట్టణానికి చెందిన వేజళ్ళ వెంకటసుబ్బారావు మెమోరియల్ ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత, ట్రస్టు వ్యవస్థాపకులు వేజళ్ళ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ఓజోన్ పొర ఎంతో కీలకమన్నారు. దానిని సంరక్షించుకోవటానికి కాలుష్య

నెహ్రూనికేతన్‌లో..

ఏజికె మున్సిపల్ పాఠశాలలో..

నివారణ చర్యలు ప్రతి ఒక్కరూ చేపట్టాలన్నారు. విరివిగా మొక్కలు నాటా లన్నారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి, వారికి కథలు, గ్రామర్ పుస్తకాలను పంపిణీ చేశారు. ప్రాచీన చిత్రకళ వర్లీ ఆర్ట్‌పై ట్రస్టు సభ్యురాలు వేజళ్ళ నవ్య విద్యార్థులకు అవగాహన కల్పించారు. చిత్రకళలో రాణించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు ఆమె కలర్ క్రేయాన్స్, డ్రాయింగ్ పుస్తకాలు అందజేశారు. స్థానిక బోస్‌రోడ్డులోని నెహ్రూ నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో శనివారం ప్రపంచ ఓజోన్ డే నిర్వహించారు. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ దాసరి పర్యవేక్షణలో విద్యార్థులు భూగోళం, మొక్కలు, ఆకాశం చిత్రాలను ప్రదర్శించారు.

మానవత్వం చాటుకున్న మహేష్

ప్రజాశక్తి-మంగళగిరి: నిస్సహాయ స్థితిలో ఉన్న రేవేంద్రపాడు గ్రామానికి చెందిన మేడా సముద్రం, మేడా రాధ లకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ ఆధ్వర్యంలో రెండవ విడత నిత్యవసర సరుకులతో పాటు మందుల ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం శనివారం అందజేశారు. బిసి సం క్షేమ సంఘం నాయకులు కాగితాల స్వాతి గౌడ్, తిరువీధుల కిరణ్, ఆలా శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

ఉమెన్స్ డిగ్రీ కాలేజి అధ్యాపకురాలికి పిహెచ్‌డి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వాణిజ్యశాస్త్ర అధ్యాపకురాలు పొన్న శ్రీలతకు తెలంగాణ రాష్ట్రం, నల్గొండ మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం పిహెచ్‌డి అందచేసింది. శ్రీలత యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ రవి ఆకుల నేతత్వంలో 'వర్క్ లైఫ్ బ్యాలెన్స్ ఆఫ్ ఉమెన్ ఎంప్లాయీస్ ఇన్ సెలెక్ట్ ఐటీ కంపెనీస్ ఇన్ హైదరాబాద్' అంశంపై చేసిన పరిశోధన చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జోత్స్నకుమారి శనివారం తన చాంబర్‌లో శ్రీలతను ప్రత్యేకంగా అభినందించారు. కోస్తాంధ్రలో మొదటి మహిళా కళాశాలగా ఖ్యాతిగాంచిన స్వయంపాలిత గుంటూరు ప్రభుత్వ మహిళా కళాశాల అత్యధిక మంది పీహెచ్‌డి అధ్యాపకులు కలిగి, నాణ్యమైన విద్యాబోధన అందిస్తుందని అన్నారు. కామర్స్ విభాగాధిపతి డాక్టర్ బి.సుధాకర్‌రెడ్డి తోటి అధ్యాపకులు డాక్టర్ శ్రీలతకు అభినందనలు తెలిపారు.

ఫార్మశీ విద్యార్థులకు జర్మనీలో విశేష ఆదరణ

ప్రజాశక్తి-గుంటూరు

మల్లిఖార్జునరావుకు జ్ఞాపిక అందచేస్తున్న వైవి ఆంజనేయులు తదితరులు

ఫార్మసీ విద్య పూర్తి చేసుకున్న నిష్ణాతులకు జర్మనీలో ఎన్నో ఉద్యోగ అవకాశాలున్నాయని చలపతి ఫార్మసీ కాలేజి పూర్వ విద్యార్థి, జర్మనీలో ఫార్మశిస్ట్ డాక్టర యన్.మల్లిఖార్జున రావు అన్నారు. ఫార్మసీ విద్యార్థు లకు జర్మనీలో ఉద్యోగ అవకాశాలు అనే అంశంపై శనివారం కళాశాలలో జరిగిన సదస్సులో డాక్టర్ మల్లిఖార్జునరావు మాట్లాడుతూ జర్మనీలో ఫార్మసీ గ్రాడ్యుయేట్లకు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగావకాశాలు మెండుగా ఉన్నాయని చెప్పారు. ఈ అవకాశాలు పొందటానికి కావాల్సిన నిర్దిష్ట అర్హతలు, లైసెన్సింగ్ ప్రక్రియను వివరించారు. సాధారణంగా రోగి పరస్పర చర్యలు, డాక్యుమెంటేషన్ జర్మనీలో నిర్వహించబడుతున్నందున జర్మన్ భాషలో కొంచెం నైపుణ్యం కలిగి ఉండాలన్నారు. తగిన అర్హతలు సాధిస్తే అక్కడ ఫార్మశిస్ట్‌గా, హాస్పిటల్, ఇండస్ట్రియల్ ఫార్మశిస్ట్‌గా, క్లినికల్ రీసెర్చ్ అసోసియేట్‌గా, రెగ్యులేటరీ ఎఫైర్స్ స్పెషలిస్టుగా, అకడమిక్ పరిశోధకులుగా, ప్రొఫెసర్లుగా, ఫార్మాస్యూటికల్ క్వాలిటీ కంట్రోలర్‌గా ఇలా ఎన్నో రకాలుగా రాణించవచ్చన్నారు. విద్యార్థులు చదువుతోపాటు, పరిశోధనపై దృష్టి సారించాలన్నారు. అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీతో అప్‌డేట్ కావాలన్నారు. అనంతరం డాక్టర్ మల్లిఖార్జునరావును చలపతి విద్యాసంస్థల అధిపతి వై.వి.ఆంజనేయులు, ప్రిన్సిపాల్ డాక్టర్ నాదెండ్ల రామారావు సన్మానించారు.

చిప్స్‌లో అంతర్జాతీయ ఓజోన్ డే

ప్రజాశక్తి-గుంటూరు

పొల్యూషన్ కంట్రోలు బోర్డు అధికారిని సన్మానిస్తున్న ప్రిన్సిపల్

చేబ్రోలు ఫార్మసీ కళాశాలలో, ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ ఓజోన్‌డే సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎపి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఎన్ఎస్-ఎస్ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యాధర మాట్లాడుతూ ఓజోన్ పొర ప్రాముఖ్యత, సూర్యుని నుండ వచ్చే అతినీల లోహిత కిరణాల వల్ల కలిగే అనారోగ్యాలు, సంభవించే అనర్థాలు గురించి విద్యార్థులకు వివరించారు. అతినీల లోహిత కిరణాలను సమతుల్యం చేస్తున్న ఓజోన్ పొరను పొల్యూషన్ నుండి కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. పొల్యూషన్ కంట్రోలు బోర్డు గుంటూరు పర్యావరణ ఇంజనీరు ఎ.నారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కాలుష్యాన్ని తగ్గించటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మొక్కలను విరివిగా పెంచాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పర్యావరణ రక్షణలో 'ఓజోన్‌పొర' కీలకం

ప్రజాశక్తి-గుంటూరు

సూర్యుడి నుండి వెలువడే అతినీలి కిరణాల నుండి భూ వాతావరణాన్ని సమతుల్యం చేస్తూ మానవాళితోపాటు, సమస్త జీవరాశలను, పర్యావరణాన్ని కాపాడుతున్న కాపాడుతున్న 'ఓజోన్ పొర' ను కాపాడుకోవాల్సిన బాధ్యత రేపటి తరానికి వారసులైన విద్యార్థులపైనే ఉందని ప్రజ్ఞ పాఠశాల కరస్పాండెంట్ నాయుడు చక్రనాగ్ పేర్కొన్నారు.స్థానిక నగరంపాలెం ప్రజ్ఞ పాఠశాలలో శనివారం 'ఓజోన్ డే' సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు, వక్తత్వ, వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాయుడు కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

పోటీల్లో బహుమతులు పొందిన విద్యార్థులతో నాయుడు చక్రనాగ్, తదితరులు

వేడెక్కిన రాజకీయం

వీక్షణం

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా గత వారం రోజులుగా టిడిపి నాయకులు, కార్యకర్తలు వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజక వర్గాల్లో నిత్యం ఎదో రూపంలో తమ నిరసనను తెలియజేస్తున్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టు వార్త ప్రస్తుతం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. జిల్లా అంతటా ప్రదర్శనలు, దీక్షలు కొనసాగిస్తున్నారు. సోమవారం బంద్ కూడా విజయవంతం అయింది. టిడిపితో పాటు జనసేన నాయకులు కూడా నిరసన ర్యాలీల్లో పాల్గొంటున్నారు. టిడిపి నేతలకు సిపిఐ కూడా సంఘీభావం ప్రదర్శించారు. చంద్ర బాబును అక్రమంగా అరెస్టు చేశారని, 74 ఏళ్ల వృద్ధ నేతను జైలుకు పంపారని వైసిపి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెంచేలా టిడిపి నాయకులు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. బంద్ సందర్భంగా గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడు, ఎమ్మెల్యే మద్దాలి గిరి వీధుల్లో తిరుగుతూ దుకాణాలను తెరిపించడం వివాదానికి దారితీసింది. మేయర్ కావటి లాఠీ పట్టుకుని హల్ చేయడం, పవన్ కల్యాణ్‌పై చేసిన వ్యాఖ్యలపై జనసేన పార్టీ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. చలో గుంటూరు మేయర్ కార్యక్రమాన్ని నిర్వహించింది. మరో వైపు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపితో పొత్తుపెట్టుకుంటామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన ప్రకటనతో రాజకీయంగా వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. టిడిపి, జనసేన కలిసి పోటీచేస్తాయా లేక బిజెపి కూడా కలసి వస్తుందా అనే అంశంపై భిన్న వాదనలు విన్పిస్తున్నాయి. ఈ ప్రభావం జిల్లాలో రాజకీయంగా ఎటువంటి మార్పులకు దారితీస్తుందనే అంశంపై అన్నిపార్టీలో చర్చకు దారితీసింది. వచ్చే ఎన్నికల్లో పొత్తుల ప్రభావం ఎలా ఉంటుంది... రాజకీయంగా ఎవరికి లాభం, ఎవరికి నష్టం అనే అంశాలపై గణాంకాల ఆధారంగా ఎవరికి చర్చించుకుంటున్నారు. గత ఎన్నికల్లో గుంటూరు తూర్పు, పశ్చిమ, తెనాలి, పత్తిపాడు, రేపల్లే, సత్తెనపల్లి, మాచర్ల, పొన్నూరులో జనసేనకు గణనీయంగా ఓట్లు సాధించింది. ఈ సారి ఈ రెండు పార్టీలు గెలిస్తే తమ పరిస్థితి ఏమిటన్నీది వైసిపిలో కొంత అయోమయ పరిస్థితులు ఏర్పడు తున్నాయి. ఇప్పటి వరకు జనసేన, టిడిపి కలవకూడదని అనుకున్నామని ఈ రెండు పార్టీలు కలిస్తే తమకు ఎక్కువ నియోజకవర్గాలలో నష్టం ఉంటుందని వైసిపి నేతలు ఆలోచనలోపడ్డారు. 2014లో టిడిపి, జనసేన, బిజెపి కలిసి పోటీచేయడం వల్ల అప్పట్లో ఉమ్మడి జిల్లాలో టిడిపి12 సీటు దక్కించుకోగా 2019 ఎన్నికల్లో టిడిపి, జనసేన,బిజెపి వేర్వేరుగా పోటీ చేయడం వల్ల జిల్లాలో టిడిపి కేవలం రెండుసీట్లకు పరిమితం అయింది. అంతేగాక గుంటూరు పశ్చిమలో జనసేన అభ్యర్థి తోట చంద్రశేఖర్ 27, 869 ఓట్లు సాధించినా టిడిపి అభ్యర్థి మద్దాలి గిరిధర్ గెలవడంతో ఈ నియోజకవర్గంలో వైసిపి గెలుపు ఎలా అని ఆ పార్టీ నాయకుల్లో తర్జన భర్జనలు ప్రారంభం అయ్యాయి. 2019 ఎన్నికల్లో జనసేన అభ్యర్థులు 10 వేల ఓట్లు మించి సాధించిన నియోజకవర్గాల్లో వైసిపికి ఎక్కువ ఇబ్బంది ఉంటుందని ఆపార్టీ నాయకులు భావిస్తున్నారు. ఈ విధంగా ఉమ్మడి జిల్లాలో దాదాపు 8 నియోజకవర్గాల్లో వైసిపికి ఇబ్బంది రావచ్చునని ఆ పార్టీ నాయకులు అంచనా వేస్తున్నారు. అంతేగాక జనసేనను బలపరుస్తున్న సామాజిక తరగతులు ఎక్కువగా ఉన్న నియోజకవర్గాల్లో ప్రత్యామ్నాయంగా ఇతర సామాజిక తరగతుల కు ఎలా ప్రాధాన్యత ఇవ్వాలి అనే అంశంపై వైసిపి సీనియర్ నేతలు కసరత్తు ప్రారంభించారు.

(ఎ.వి.డి.శర్మ)

ఆర్‌విఆర్‌లో స్మార్ట్ ఐడియా హ్యాక్‌థాన్

ప్రజాశక్తి-గుంటూరు

ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుతులు అందచేస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే 'స్మార్ట్ ఐడియా హ్యాకథాన్-2023'లో పాల్గొనేందుకు తమ కళాశాల విద్యార్థులు సిద్ధంగా ఉన్నారని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలెజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ తెలిపారు.కళాశాలలోని ఐఐసి కౌన్సిల్, కళాశాల ఐఐపి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం హ్యాక్‌థాన్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు టెక్నాలజీ, వ్యాపారాభివృద్ధి, వ్యవసాయం, టెక్నాలజీతో కూడిన నూతన యాంత్రిక విధానం, వైద్య రంగంలో అతి సూక్ష్మ పరికరాల తయారీ, వాతావరణ కాలుష్య నివారణ, రోబోటిక్ టెక్నాలజీలో నూతన ఆలోచనలతో కూడిన పరిశోధనలు, గ్రామీణాభివృద్ధిలో వినూత్న ఆలోచనలు, తదితర అంశాలపై వారి ఆలోచనను పోటీల్లో ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు కేంద్ర ప్రభుత్వ రంగాల్లో సేవలు అందించేందుకు, అంకుర పరిశ్రమల స్థాపనకు, ప్రభుత్వ ప్రోత్సాహకానికి అవకాశాలు లభిస్తాయని కళాశాల సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్ అన్నారు. పోటీల్లో ప్రతిభ చూపిన 30 జట్లు కేంద్రం నిర్వహించే హాక్‌థాన్‌లో పాల్గొంటారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ తెలిపారు.అనంతరం పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులు, సర్టిఫికెట్లు అందచేశారు. కార్యక్రమంలో కాలేజి డైరెక్టర్లు డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, ప్రోగ్రామ్ కన్వీనర్ కె.కార్తీక్ పవన్, దితరులు పాల్గొన్నారు.

వేస్ట్ మెటీరియల్‌తో వెయిటింగ్ హాల్ నిర్మాణం

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఆర్కిటెక్చర్ విద్యార్థుల నైపుణ్యం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్ విద్యార్థులు వేస్ట్ మెటీరియల్‌తో వెయిటింగ్ హాల్‌కు రూపకల్పన చేయనున్నారు. ఈ మేరకు శనివారం ఆర్కిటేక్చర్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఈదర శ్రీనివాసరెడ్డితో కలసి పలువురు విద్యార్థులు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి. రాజశేఖర్‌ను కలిసి ప్రాజెక్టు వివరాలను వెల్లడించారు. ఆల్ ఇండియా నేషనల్ డిజైన్ కాంపిటీషన్ 2023లో భాగంగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్ కళాశాలకు ఈ ప్రాజెక్టు వచ్చింది. ఈ ప్రాజెక్టు ఎటువంటి ఖర్చు లేకుండా కేవలం వేస్ట్ మెటీరియల్‌తో రూపకల్పన చేసేందుకు ఉద్దేశించింది. ఈ ప్రాజెక్టును ఆర్కిటెక్చర్ కళాశాల ఎడమవైపున ఉన్న ప్రాంతాన్ని ఎంపిక చేసుకొని దూరవిద్య కోసం, ఆర్కిటెక్చర్ కళాశాల విద్యార్థులు కోసం, ఇతర పనులపై వచ్చేవారికి సౌకర్యార్థం ఈ వెయిటింగ్ హాల్ నిర్మాణం చేపడుతున్నారు. మూడు నెలల కాలవ్యవధిలో దీని నిర్మాణం పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. కాగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోనే ఆర్కిటెక్చర్ కళాశాలకు చెందిన అధ్యాపకులు శ్రీనివాస్ స్క్రాప్‌తో పలు రకాల విగ్రహాలను, ఆకారాలను తయారు చేసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రశంసలు పొందిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఆర్కిటెక్చర్ కళాశాల విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు నేడు కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల ఆధునికీకరణకు డిజైన్లు కూడా అందజేశారు.

నమూనాను పరిశీలిస్తున్న విసి, ఈ.శ్రీనివాసరెడ్డి తదితరులు

బాలికల వసతి గృహంలో తాగునీటి సౌకర్యం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఇందిరా ప్రియదర్శిని బాలికల వసతి గృహంలో నూతనంగా మంచి నీటి బోర్ ఏర్పాటు చేశారు. దానిని శనివారం వీసి ప్రొఫెసర్ పి. రాజశేఖర్ ప్రారంభించారు. గడిచిన రెండు రోజులుగా వీసీ రాజశేఖర్ వర్సిటీలోని అన్ని వసతి గృహాలను సందర్శించి అక్కడ విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, మౌలిక సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ క్రమంలో మహిళా వసతి గృహాల్లో విద్యార్థినీల వినతి మేరకు 24 గంటల్లోనే నూతనంగా బోరును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బాలికల వసతి గృహాల చీఫ్ వార్డెన్ ప్రొఫెసర్ వి. వెంకటరత్నమ్మ, డిప్యూటీ వార్డెన్ డాక్టర్ షకీలా, యూనివర్సిటీ ఇంజనీర్ డి.ఎ.కుమార్ రాజు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే .సుబ్బారావు పాల్గొన్నారు.